


www.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

## వైఎస్ఆర్ కడప

గురువారం 11 సెప్టెంబర్ 2025

పేజీలు - 08


## టిడ్కో భవనాలను
# పరిశీలించిన కమిషనర్



కడప క్రైమ్ మేజర్‌న్యూస్: కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి శివారు ప్రాంతంలో ఉన్న లక్ష్మి నగర్‌లోని టిడ్కో భవనాలను ఇంజనీరింగ్, హార్టికల్చర్, మెప్మా శాఖల అధికారులతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా కమిషనర్ భవనాల పరిసరాలు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, టిడ్కో గృహాలలోకి వెళ్లి జరుగుతున్న పనులను పరిశీలించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, అదేవిధంగా రాబోయే అక్టోబర్ 2వ తేదీ లోపు గృహాలకు సంబంధించిన అన్ని మరమ్మత్తులను పూర్తి చేసి, లబ్ధిదారులకు అందుబాటులో తెచ్చేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భవనాల్లో జరుగుతున్న పనులు త్వరితగతన పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని వారికి తెలిపారు,

## సూపర్ సిక్స్ పథకాలు
# సూపర్ సక్సెస్

- ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి


2లో




# కసరత్తు షురూ!

- మూడు నెలల ముందే స్థానిక సంస్థల ఎన్నికలు!
- దూకుడు పెంచిన ఎన్నికల కమీషనర్ నీలం సాహ్నీ
- క్షేత్రస్థాయిలోనూ మొదలైన కదలిక
- జిల్లాలో మొత్తం 557 పంచాయితీలు.. నాలుగు వాటిపై కోర్టుల్లో కేసులు
- నేడో..రేపో కొత్త ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్
- పునర్విభజన, రిజర్వేషన్లపై జిల్లా అధికారుల ఆరా

కడప బ్యూరో -మేజర్‌న్యూస్

**రాష్ట్రంలో గడువుకంటే 3 నెలల ముందే స్థానిక ఎన్నికలు జరిగే అవకాశముంది. జనవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పంచాయతీరాజ్, పురపాలక శాఖల కమిషనర్లకు లేఖలు రాశారు. అక్టోబర్ 15లోగా వార్డుల విభజన పూర్తి చేయాలి. నవంబర్ 30లోగా పోలింగ్ కేంద్రాలు, డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్, ఫలితాలు ప్రకటించాలి' అని ప్రీ ఎలక్షన్ షెడ్యూల్ ప్రకటించారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో కసరత్తు మొదలైంది. జిల్లాలోని 557 పంచాయితీల్లో ప్రక్రియ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం 2026 జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు మొదలు పెట్టింది. ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం ముగియడానికి ముందే ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన చేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ పంచాయతీరాజ్, పురపాలక శాఖల కమిషనర్లకు లేఖలు రాశారు. ఎన్నికల నిర్వహణకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆ లేఖలో తెలిపారు. ఈ మేరకు ఈనెల 9న ప్రత్యేక సమావేశం మిగతా 2పేజీలో

### జిల్లాలో 557 పంచాయితీలు..

జిల్లాలో మేజర్, మైనర్ గ్రామపంచాయితీలన్ని కలిపి 557 ఉన్నాయి. వీటిలో నాలుగు పంచాయితీలకు సంబంధించి వ్యవహారం న్యాయస్థానాల్లో నడుస్తున్నాయి. ఈంతో 553 పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎటువంటి అభ్యంతరాలు లేవు. దీంతో జిల్లా అధికారులు కసరత్తు ప్రారంభించారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలు, గత రిజర్వేషన్లు వంటివాటిపై ఆరా తీస్తున్నారు. ఏప పంచాతీలు రిజర్వు అయ్యే అవకాశం వంటివాటి వివరాలు సేకరిస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నీలం సాహ్నీ ఆదేశాలతో జిల్లా స్థాయిలో కదలిక మొదలైంది. త్వరలో ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్రస్థాయి సమావేశం ఉండే అవకాశం ఉంది.

## వెంకటయ్యనగర్‌లో
# పట్ట పగలే చోరీ

వార్త 4పేజీలో

## జిల్లా పోలీస్ శాఖకు నూతన
# జాగిలం సోను

వార్త 4పేజీలో

## రైలు కిందపడి
# యువకుడు మృతి



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ పరిధిలోని ఎర్రగుంట్ల–ఎర్ర గుడి పాడు రైల్వే లైన్ లో తమిళనాడు రాష్ట్రం కాంచీపురం పట్టణానికి చెందిన అరవింద్ (21) ప్యాసింజర్ రైలు నుంచి ప్రమా దవశాత్తు కింద పడి మృతి చెందినట్లు బుధవారం రైల్వే ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. తమిళనాడు రాష్ట్రం కాంచీపురం పట్టణానికి చెందిన అరవింద్ పని మీద వచ్చి రైలులో పోతుండగా ప్రమాదవశాత్తు క్రిందపడి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై తెలిపారు.

## కడప జిల్లా ఏపిఎన్జీజీఓ
# ఎన్నికలు ఏకగ్రీవం

అధ్యక్ష,కార్యదర్శులుగా శ్రీనివాసులు, నిత్యపూజయ్య


వార్త 2పేజీలో

# కసరత్తు షురూ!

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. నాలుగు దశల్లో ఈ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. జిల్లా అధికారులకు కూడా మౌఖిక ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. దీంతో జిల్లా స్థాయిలో అధికారులు కసరత్తు మొదలు పెట్టారు.

ప్రస్తుత సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగుస్తుంది. వచ్చే ఏడాది మార్చిలో.. నగరపాలక (కార్పొరేషన్లు), పురపాలక (మున్సిపాలిటీలు), నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగుస్తుంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం చట్టం (మున్సిపల్ కార్పొరేషన్ చట్టం-1955 ప్రకారం సాధారణ స్థానికసంస్థల ఎన్నికలు సభ్యుల పదవీకాలం పూర్తయ్యే మూడు నెలల్లోపు నిర్వహించాల్సి ఉంటుంది)లో ఉంది. అందుకే జనవరిలోనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ భావిస్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఎన్నికల నిర్వహణపై అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రధానంగా ఓటర్ల నమోదుపై చర్చించినట్లు సమాచారం. జనవరి 2026 నాటికి 18 ఏళ్లు నిండుతున్న యువతకు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 2025 అక్టోబరు 15లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి. అక్టోబరు అక్టోబరు 16 నుంచి నవంబరు 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేసి, ప్రచురించాలి. నవంబరు 1 నుంచి 15లోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి. నవంబరు 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి.. డిసెంబరు 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబరు చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. 2026 జనవరిలో ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చి, అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి. ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఈసీ ఆదేశించినట్లు తెలుస్తోంది.

## ఆటో డ్రైవర్ నిజాయితీకి చిరు సత్కారం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందులటౌన్ నకు చెందిన గాయత్రి భర్త పవన్ కుమార్ రెడ్డి అను ఆమె పోస్ట్ ఆఫీస్ నుండి 20,000 రూ. డబ్బులు డ్రా చేసి కవరులో ఉంచుకొని స్కూటీలో వెళుతున్న సమయములో పులివెందులటౌన్ లోని శంకర్ బేకరి వద్ద డబ్బుల కవర్ క్రింద పడిపోగా,అది చూచుకోకుండా గాయత్రి ఇంటికి వెళ్ళిపోయింది. ఈ కవరు గమనించిన ఆటో డ్రైవర్ దేవ దత్తయ్య తండ్రి బెన్నయ్య, బయమ్మతోట, పులివెందుల టౌన్ అతను, కవరులో ఉన్న ఐడిప్రూఫ్ సహాయముతో ఆమెను గుర్తించి, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రాజు సమక్షంలో ఆటో డ్రైవర్ దేవ దత్తయ్య ద్వారా గాయత్రికి 20000.రూ. అప్పగించడమైనది. ఆటో డ్రైవర్ నిజాయితీని గుర్తించి, హెడ్ కానిస్టేబుల్ రాజు, యూనియన్ నాయకుడు సురేంద్ర దేవ దత్తయ్యను శాలువాతో సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆటో యూనియన్ నాయకులు, కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్
### ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ అని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో అనంతపురం నగరం ఇంద్రప్రస్థ శ్రీనగర్ కాలనీలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభకు సుమారు 50 వాహనాలలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేసి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో సభకు బయలుదేరి వెళ్లారు.

# కడప జిల్లా ఏపిఎన్జీజీఓ ఎన్నికలు ఏకగ్రీవం

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప ఎన్జీజీఓ హోమ్ లో జిల్లా ఎన్నికల నామినేషన్ కార్యక్రమం బుధవారం జరిగింది. ఏపిఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్ ఆదేశాల మేరకు కడప జిల్లా ఎన్నికల అధికారిగా నెల్లూరు అధ్యక్షులు ఎం. పెంచల రావు, సహాయ ఎన్నికల అధికారిగా జి. రామకృష్ణ, ఎన్నికల పరిశీలకులు గా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో నామినేషన్ తీసుకోవడం జరిగింది. జిల్లా ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అధ్యక్షులు, కార్యదర్శితో పాటు మొత్తం17 పోస్టులకు గాను 17 మంది నామినేషన్ వేయడం తో 17 మంది ఏకగ్రీవం గా ఎన్నికైయినట్లు ఎన్నికల అధికారి ఎం.పెంచలరావు ప్రకటించారు. కడప జిల్లా అధ్యక్షుడుగా బి. శ్రీనివాసులు, సహ అధ్యక్షులు టీ. తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏ. నరేంద్ర, యం బాలపుల్లయ్య, సి దస్తగిరి,, పొలిరెడ్డి, సి. సిద్దయ్య, యం లక్ష్మీదేవి,జిల్లా కార్యదర్శిగా పి.నిత్య పూజయ్య, ఆర్గనైసింగ్ కార్యదర్శి యం.బ్రహ్మానంద రెడ్డి, జాయింట్ సెక్రటరీగా యస్ నరసింహ రెడ్డి, యస్. రాజశేఖర్, డి పద్మనాభ రావు, ఇరామియ్య, జి శ్రీనివాసులు, కె సుహాసిని కుమారి, కోశాధికారి టీ శ్రీనివాసులు పై కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించి ఈ పదవుల్లో 3 సంవత్సరాలు కొనసాగుతారన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఏ న్జి జి వో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్ పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు



తెలిపారు. నూతన అధ్యక్షులు బి. శ్రీ నివాసులు మాట్లాడుతూ మరో సారి కడపజిల్లా అధ్యక్షులు గా ఎన్నిక కావడానికి రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యా సాగర్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.అన్ని తాలూకా, జిల్లా నాయకులకు, ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని అన్ని తాలూకా అధ్యక్ష, కార్య దర్శులు, జిల్లా లోని ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు

# దసరా కానుకగా ఐ.ఆర్ ప్రకటించండి

### ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు ఉద్యోగుల సమస్యలు అన్నీ సకాలంలో అమలు చేస్తామని మెరుగైన వేతన సవరణ అమలు చేస్తామని నమ్మబలికి తీరా అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను విస్మరించడం కూటమి ప్రభుత్వానికి తగదని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం ఆయన సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దువ్వూరు మండలంలో మాచనపల్లి దువ్వూరు నీలాపురం పుల్లారెడ్డిపేట తదితర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచన పల్లె నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఐదు కోట్ల ప్రజలు గురించి అనుక్షణం ఆలోచిస్తూ వారిని ముందుకు తీసుకువెళ్లాలని తపనతో రోజు కు 18 గంటలు పనిచేస్తున్నాను అంటూ మాటలు చెప్పే ముఖ్యమంత్రికి ఐదు కోట్ల జనాభాలో ఉండే ఉద్యోగులు వారి కుటుంబాలు కనబడట్లేదా అని అనునిత్యం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్యోగుల ప్రయోజనాలను కాలరాయడం తగదని, రోజురోజుకీ ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ఉద్యోగుల వేతనాలు నేలచూపులు చూస్తున్నాయని అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా ఉద్యోగుల వైపు కనీసం కన్నెత్తి చూడటంలేదని,ఇది ఉద్యోగ వర్గాన్ని మోసం చేయడం కాదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 11వ వేతన సవరణ గడువు పూర్తయి మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టినా కనీసం ఐఆర్ ప్రకటనలేదని, 12వ వేతన సవరణ ఊసే లేదని ఇదేనా ఉద్యోగులు కోరుకున్న ప్రభుత్వం నుండి తమకు లభించిన తోడ్పాటు అని సగటు ఉద్యోగి ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధం అవుతున్నాడని, ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన ప్రయోజనాలపై సానుకూల ప్రకటన చేయాలని, లేని



పక్షాన గత ప్రభుత్వానికి ఏ రకంగా ఉద్యోగులు గుణపాఠం చెప్పారో రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి అదే పరిస్థితి ఎదురవుతుందని ముందుగానే ఆ విషయాన్ని గ్రహించాలని ప్రభుత్వానికి హితవు పలికారు. మూల్యాంకన పుస్తకాలపై పునరాలోచించి ఒకటి రెండు తరగతులకు బబ్లింగ్ లేకుండా చేయాలని మూల్యాంకన పుస్తకాల్లో మార్పులు చేయాలని బోధనేతర పనులు పూర్తిగా లేకుండా చేసి విద్యార్థికి మెరుగైన బోధన అభ్యసనకు అనువైన వాతావరణం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామ్మోహన్,రాష్ట్ర కౌన్సిలర్ కుసెట్టి పాలకొండయ్య,నాయకులు సుబ్రహ్మణ్యం,నాగేంద్ర,వీరారెడ్డి,రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయం పై మొగ్గు చూపాలి

### వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ చంద్రనాయక్

**చాపాడు, మేజర్‌న్యూస్ :** రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రకృతి వ్యవసాయాన్ని అలవరచుకోవాలని కడప జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రనాయక్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని అల్లాడుపల్లి మరియు కేతవరం గ్రామాలల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రనాయక్ మాట్లాడుతూ ఆర్‌బికే ద్వారా విత్తనాలు, ఎరువులు, రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ రైతులకు యూరియాను అవసరం మేరకే వినియోగించాలని అధికంగా వాడితే అన్ని విధాలుగా అది హానికరమని వివరంగా తెలియజేశారు. వరి పంట కాలానికి మొత్తము ఎకరాకి 70 కేజీలకు మించి యూరియాను వాడరాదన్నారు. ప్రత్యామ్నాయంగా నానో యూరియాని కూడా వాడితే ఖర్చులు తగ్గడమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని సవివరంగా తెలియజేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలియజేయడం జరిగింది.రైతులకు సరిపడు యూరియా అందుబాటులో ఉందని రైతులందరికీ కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. రైతులను గ్రామంలో సాగయ్యే వరి పంట స్థితిగతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా రైతులు కూడా సకాలంలో యూరియాని అందించాలని కోరారు. దానికి సానుకూలంగా స్పందిస్తూ ఇప్పటివరకు చాపాడు మండలానికి



850 మెట్రిక్ టన్నుల యూరియాను రైతు సేవ కేంద్రాల ద్వారా మరియు ప్రైవేట్ డీలర్ల ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు, మిగతాది కూడా అతి త్వరలో చేరుతుందని తెలియజేయడం జరిగింది. సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ పంపిణీ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవి పద్మాలత, గ్రామ వ్యవసాయ సహాయకురాలు విమాత మరియు శివలక్ష్మి , రైతులు పాల్గొనడం జరిగింది.

# సూపర్ హిట్ సభ హాస్యాస్పదం

## - ప్రధాన హామీల అమలు మొదలు పెట్టనేలేదు - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ బహిరంగ సభను టిడిపి కూటమి పార్టీలు నిర్వహించడం హాస్యాస్పదమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చేందుకు సూపర్ సిక్స్ హామీలు ప్రధాన కారణమన్నారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినప్పటికీ సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైనవి ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. యువతకు సంబంధించి నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. గడిచిన 15 నెల కాలంలో ఒక్కొక్క నిరుద్యోగికి రూ.45 వేలు టిడిపి కూటమి ఎగ్గొట్టడం జరిగిందన్నారు. అలాగే 19–59 మధ్య వయసు గల ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 1500 లు ఆర్థిక సాయం చేస్తామని సూపర్ సిక్స్ హామీల్లో పేర్కొనడం జరిగిందని, అధికారం లోకి వచ్చి 15 నెలలైందని, అందుకు గాను ఒక్కొక్క ఆడబిడ్డకు రూ. 22.500 లు టిడిపి కూటమి ఎగ్గొట్టినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనా ర్టీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని చెప్పారు.. కానీ ఇంతవరకు ఊసే లేద న్నారు. ఒక్కొక్కరికి రూ.60 వేలు చొప్పున ఎగరగొట్టడం జరిగిందన్నారు. మిగిలిన అమలవుతున్న హామీలు పాక్షికంగా అమల వుతున్నాయని, ఈ నైపథ్యం లో సూపర్ హిట్ అని బహిరంగ సభ నిర్వహించ డం చాలా హాస్యాస్పదమన్నారు.

**జగన్ నిజస్వరూపం మరోసారి బయట పడింది**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి బిజెపి అభ్యర్థిని బలపరచాలని చెప్పారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుందని, ప్రత్యేకహోదా, స్పెషల్ డెవలప్మెంట్ ప్యాకేజీ, కడప జిల్లాకు స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయలేదన్నారు. వీటితో పాటు అనేక అంశాలు అమలు చేయలేదని, ఇటువంటి పరిస్థితుల్లో మద్దతు ఇవ్వడం చాలా విడ్డూరమన్నారు. తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెడతాడని మరోసారి నిరూపితమైందన్నారు. రాష్ట్రానికి సంబంధించి బిజెపికి బాబు, జగన్, పవన్ అని నిరూపితమైన విషయాన్ని తులసిరెడ్డి గుర్తు చేశారు.

# మున్సిపాలిటీ పరిధిలోని పలు సచివాలయాలను తనిఖీ

## బద్వేల్ మున్సిపల్ చైర్మన్ నరసింహారెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపల్ పరిధిలోని పూసలవాడ, దూదే కుల వీధి సచివాలయాలను బుధవారం ఆకస్మిక తనఖీ చేసిన మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తనిఖీలో భాగంగా పలు రికార్డులు పరిశీలించి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సచివాలయాలకు వచ్చే సమయంలో వారిని ఇబ్బందులకు గురి చేయకుండా తత్వరిగిన పనులు చేసి పెట్టాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు మౌళిక సదుపాయాలకు సంబంధించి సచివా లయంలో తప్పనిసరిగా కంప్లైంట్ రిజిస్టర్ పెట్టాలని తెలిపారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి సచివాలయ సిబ్బంది పనితీరు మరియు మౌళిక సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ సిబ్బంది మీకు ఏమైనా ఇబ్బందులు గురి చేస్తే నన్ను సంప్రదించవచ్చని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిటెక్ రవి కృషితో బస్సు సౌకర్యం

## టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర



వేంపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) కృషితో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం లో ఆయన మాట్లాడుతూ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పనిచేసే వివిధ అధ్యాపక, సిబ్బందికి, ప్రజలకు ఈనెల 11 నుంచి ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకి బస్ సౌకర్యం కల్పిం చినట్లు వెల్లడించారు. వేంపల్లె, ఇతర ప్రాంతాల నుంచి ఇడుపులపాయ ప్రయాణానికి ఇబ్బందిగా ఉందని బిటెక్ రవి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన సం బంధిత అధికారులతో మాట్లాడి బస్ సౌకర్యం కల్పించారన్నారు. బస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహమ్మద్, నాయకులు బాలకృష్ణారెడ్డి, ఫయాజ్, జబి, మస్తాన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎన్‌జిజిఓ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా సిద్దయ్య



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఏపీఎన్‌జిజిఓ అసోసియేషన్ కడప లో జిల్లా జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులుగా సిద్దయ్య ఎన్నికైనారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లా డుతూ నాకు జిల్లా ఏపిఎన్‌జిజిఓ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్‌కి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ డి.వి. రమణకి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు ఎ పని చెప్పిన నేను చేస్తాను అలాగే ఎన్నికల అధికారిగా పెంచలయ్య పరిశీలకులుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ.జగదీష్ నిర్వహించారు. అని సిద్దయ్య అన్నారు.

# మృత్యుంజయ శివాలయం చైర్మన్‌గా నాగేశ్వరనాయుడు నియామకం



కడప రూరల్, మేజర్‌న్యూస్: కడప మృత్యుంజయ కుంట శివాలయం చైర్మన్గా పల్లినేని నాగేశ్వర నాయుడు నియమితుల య్యారు. కొండాయపల్లికి చెందిన నాగేశ్వ రనాయుడు టిడిపి ఆవిర్భావం నుండి కొనసాగుతూ జిల్లా కమ్మ సంఘం అధ్యక్షు డిగా సేవా కార్యక్రమాలతో పాటు హిందూ దేవాలయాలకు తన వంతుగా సహకరి స్తున్నారు. గత ఎన్నికల్లో టిడిపి విజయానికి తన వంతు కృషి చేశారు. దేవాలయ చైర్మన్ గా అవకాశం ఇచ్చిన కడప ఎమ్మెల్యే మాధ వి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు శ్రీ నివాసరెడ్డి ఆదేశాల మేరకు ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించనున్నట్లు బుధవారం తెలిపారు.

# ఈడిగ సంఘీయుల ఆధ్వర్యంలో బ్రహ్మయ్య గౌడ్‌కి చేయూత

## రూ. 1.40 లక్ష ఆర్థిక సాయం అందజేత



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఈడిగ సంఘీయుల ఆధ్వర్యంలో రైతు కూలి బ్రహ్మయ్య గౌడ్ కి ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు ఉమ్మడి కడప జిల్లా సంఘం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్ అన్నారు. బుధవారం కడప నగరంలోని సన్ రైజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ వ్యక్తి కుటుంబ సభ్యులకు రూ. 1.40 లక్ష నగదును అందజేశారు. అనంతరం కె.రవిశంకర్ గౌడ్ మాట్లాడుతూ మైదుకూరు మండలం, చింతకుంట బయనపల్లికి చెందిన వలదాసు బ్రహ్మయ్య గౌడ్ రైతు కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే పొలంలో గెనాలు చెక్కే పని చేస్తుండగా.. ఆ క్రమంలో ట్రాక్టర్ ద్వారా ట్రిల్లర్ సేద్యం చేసే డ్రైవర్ అప్రమత్తంగా లేకపోవడం వల్ల కాలికి తీవ్ర ప్రమాదం జరిగిందన్నారు. చికిత్స కోసం ఆర్థిక సాయం చేయాలని తమ దృష్టికి తీసుకురావడంతో ఉమ్మడి కడప జిల్లాతో పాటు కర్నూలు, ఇతర జిల్లాలకు చెందిన ఈడిగ(గౌడ) సంఘీయులు కలిసి ఆర్థిక సాయాన్ని అందజేశామన్నారు. అలాగే కె.ఇ కుమార్, సిద్ధార్థ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, నరసింహ, శ్రీధర్, గంగాధర్, రామ్మూర్తి నాయుడు, మునిరత్నం, వెంకట సుబ్బయ్య, శివరామకృష్ణ, మైదుకూరు డైరెక్టర్ శివరామకృష్ణ తదితర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో అక్రమాలను అరికట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. డివైఎఫ్ఐ




కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: ఈ సందర్బంగా శివకుమార్ మాట్లాడు తూ ఆర్‌సిఎం దయాసిస్ ఎయిడెడ్ స్కూల్లో పోస్టుల భర్తీలో అనేక అవకతవక లు ఉన్నాయని ఉద్యోగం ఒకచోట సంపాదించి మరోచోట ఉద్యోగం చేస్తున్నా రని ఇది విద్యాశాఖ అధికారుల సహకారంతోనే జరుగుతుందని అన్నారు. అలాగే విద్యార్థులు లేరని మూతపడినటువంటి స్కూళ్లలో మళ్లీ అదే స్కూల్లో పేరుతో ఉద్యోగం సంపాదించి వేరేచోట ఉద్యోగం చేయడం నిదర్శనం అన్నా రు. ఇంత స్థాయిలో అవకతవకలు జరిగిన అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. విద్యాశాఖకు ముడుపులందరి అందాయి కాబట్టే వీరి పోస్టుల భర్తీలో సహకారం అందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి ఉద్యోగం అక్రమ మార్గం సంపాదించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉద్యోగం నుంచి తొల గించాలని అవినీతి అక్రమాలకు సహకరిస్తున్నటువంటి విద్యాశాఖ అధికారు లకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్ సి ఎం యాజమాన్యంపై క్రిమి నల్ కేసు నమోదు చేయాలని డివైఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షం లో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నరసింహ జిల్లా నాయకులు సునీల్ పాల్గొన్నారు.


## బహిరంగ ప్రకటన

**నా కక్షిదారురాలైన పి.రామకృష్ణ గారి భార్య పి.లక్ష్మీదేవి, ఇంటి డోర్ నెం.14/674–1–2రు, నకాష్ వీధి, కడప నివాసి గారు తెలిపిన సమాచారం మేరకు యావన్మంది ప్రజానీకానికి ఇందు మూలంగా నేను జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా.**

పి.లక్ష్మీదేవి గారు షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిష్టర్డు విక్రయ దస్తావేజు తేది.29.06.2020 రిజిష్టర్డు డాక్యుమెంటు నెం.3644/2020 రీత్యా బి.సాయిలీల, బి.స్వాతి గార్ల నుండి పొందియున్నారు. సదరు వెండార్లు బి.సాయిలీల, బి.స్వాతి గార్ల కలిసి షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిష్టర్డు విక్రయ దస్తావేజు తేది.15.09.2010 రిజిష్టర్డు డాక్యుమెంటు నెం.5312/2010 రీత్యా టి.వెంకటసుబ్బమ్మ గారు నుండి పొందినారు. సదరు వెండారు టి. వెంకటసుబ్బమ్మ గారు షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిష్టర్డు విక్రయ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు తేది.02.11.2019 రిజిష్టర్డు డాక్యుమెంటు నెం.4990/2009 రీత్యా వీణా అరుణ కుమారి గారి నుండి పొందినారని తెలుపుచున్నారు.

తదుపరి వారు ఈ విధంగా తెలియచేయుచున్నారు వారి షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి రెండు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు అనగా 1) రిజిష్టరు విక్రయ దస్తావేజు తేది.12.11.1990 రిజిష్టరు డాక్యుమెంటు నెం.3990/1990 వీణా రమేష్బాబు పేరున కలది, మరియు 2) రిజిష్టర్డు విక్రయ దస్తావేజు తేది.12.11.1990 రిజిష్టర్డు డాక్యుమెంటు నెం.3991/1990 వీణా అరుణకుమారి గారి పేరున కలది పోయినవని ఎంత వెతికినను దొరకలేదని తెలుపుచున్నారు. తదుపరి వారు పోయిన 1) రిజిష్టర్డు విక్రయ దస్తావేజు తేది. 12.11.1990 రిజిష్టర్డు డాక్యుమెంటు నెం.3990/1990 మరియు 3991/1990 సంబంధించి స్టేషన్ హౌస్ ఆఫీసర్, చిన్నచౌక్ పోలీసు స్టేషన్, కడప టౌన్ వారికి కూడా కంప్లైంట్ చేసియున్నారు. తదనుగుణంగా స్టేషన్‌హౌస్ ఆఫీసర్, చిన్నచౌక్ పోలీసు స్టేషన్, కడపటౌన్ వారు విచారణ జరిపి దొరకలేదని ఒక సర్టిఫికెట్ తేది. 25.06.2025 అప్లికేషన్ నెం.%మీణ%012500212407 కూడా జారీచేసియున్నారు. కనుక, క్రింద తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఎవరికైన ఎటువంటి హక్కు గాని, అధికారముగాని, ఆక్షేపణ గాని యున్న యెడల ఈ దినము నుండి 15 దినములలోగా తత్ సంబంధిత దస్తావేజులతో నా వద్ద హాజరై తమ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనంతట ఎవరికి ఎటువంటి హక్కు అధికారము లేదని భావించబడును.

**షెడ్యూలు**

కడప డి. కడప అర్బన్ సబ్.డి., కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన చిన్నచౌక్ ఇలాఖ, 6వ వార్డు, కార్పొరేషన్ వారి వార్డు నెం.41రు చేరిన గంజికుంట కాలనీలోని జాగా అనగా చిన్నచౌక్ గ్రామ పొలంలోని జాగాకు నెంబరు వారి వివరం - సర్కారు ఫుంజి డి.నెం.23ఎ/3బిరు య.4.69 సెంట్లు పైకి య. 2.50 సెంట్లు ఫుండి మార్పు రీత్యా డి.నెం.23/3బి రు పైకి ప్లాట్ నెం.3రు య.0.04 1/4 సెంట్లు లేక 0.017 హెక్టార్లు గల జాగాకు హద్దులు.

**తూర్పు – బండి గురవయ్య గారి జాగా**
**పడమర– ప్లాట్ నెం. 2రు గల జాగా**
**ఉత్తరం –రస్తా**
**దక్షిణం –కొండూరు అనురాధ గారి ఇల్లు.**
**మొత్తం విస్తీర్ణం: 210.6 చ.గజములు.**

**టి.వి.యస్. యస్ మూర్తి,**
**అడ్వకేట్ మరియు నోటరి,**
**సెల్ నంబర్ . 9848 861 891**

# వెంకటయ్యనగర్‌లో పట్ట పగలే చోరీ

### 12 తులాల బంగారు అపహరణ



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలి పరిధిలో వెంకటయ్య నగర్ లో పట్టపగలే చోరీ అయినట్లు బాధితులు తెలిపారు. చోరీ జరిగిన విషయం పోలీసులకు తెలియడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న సిఐ లింగప్ప సిబ్బంది ఆధ్వర్యంలో చోరీ జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వివరాల్లోకి వెళితే పని నిమిత్తం ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లిన విషయం గమనించిన దండగలు ఇంట్లో ఎవరూ లేనిది గమనించి తాళం పగలగొట్టి సుమారు 12 తులాల బంగారం ఆభరణాలు చోరీకి గురైనట్లు పోలీసులకు బాధితులు తెలిపినట్లు విశాల్య సమాచారం.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయమై మాట్లాడు బాధితులకు భరోసా ఇచ్చి త్వరలోనే దుండగులను పట్టుకుంటామని ఆయన హామీ ఇచ్చారు అదేవిధంగా ఎవరైనా ఇంటికి తాళాలు వేసి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చి వెళ్లాలని ఆయన తెలిపారు.

# ప్రధానోపాధ్యాయుడి ఔదార్యం తన సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాల సుందరీకరణ..!




బద్వేల్ ( కాశినాయన) మేజర్‌న్యూస్ : బద్వేల్ నియోజకవర్గంలోని కాశి నాయన మండలం మూలపల్లి ప్రాథమిక ఎ ా ం · ్ శ ా ల ప్రధానోపాధ్యాయుడైన జీ.వి. చంద్రశేఖర్ ఆచారి పాఠశాల అభివృద్ధి పనులలో ఔదార్యం చూపించాడు. మూలపల్లి ప్రాథమిక పాఠశాల నందు నాడు- నేడు (ఫేస్-2) లో భాగంగా నిలిచిపోయిన అసంపూర్తి పనులను తన నెలసరి జీతమైన ఆగస్టు జీతంలో సగభాగము 30 వేల రూపాయలను వేచించి పాఠశాల సుందరీకరణ భాగంలో అభివృద్ధి పనులకు వినియోగించడం జరిగింది. పాఠశాలలో అభివృద్ధి పనులలో భాగంగా పాఠశాల అంతటికి రంగులు వేయించడం, పాఠశాల గేటు కి రంగులు వేయించడం,పాఠశాల ప్రహారి గోడలకు విద్యార్థులకు ఉపయోగపడే కవితలను వ్రాయించారు.,పిల్లల ప్రమాదాలను నివారించడానికి స్కూల్ జోన్ బోర్డును మరియు స్పీడ్ బ్రేకర్లను వేయించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ఆవరణ చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఇంకా చిన్న చిన్న మరమత్తు పనులను తన ఆగస్టు నెలసరి జీతం సగభాగం పాఠశాల అభివృద్ధి పనులకు వినియోగించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి పనులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన నెలసరి జీతాన్ని వినియోగించడంతో గ్రామ ప్రజల మన్ననలు మరియు అధికారుల మన్నలను పొందడం జరిగింది.

# రైతులకు జిప్సం సబ్సిడీ ద్వారా పంపిణీ

### వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రైతులకు సబ్సిడీ ద్వారా జిప్సం అందజేయబడును అని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దువ్వూరు వ్యవసాయ కార్యాలయం నందు 50 కేజీల జిప్సం బ్యాగ్ పూర్తి ధర 255 రూపాయలు సబ్సిడీ 75 రూపాయలు రైతు వాటా 180 రూపాయలు చెల్లించి జిప్సం కావాల్సిన రైతులు తీసుకోవాల్సిందిగా తెలిపారు. కావలసిన పత్రాలు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ తీసుకురావాలని తెలిపారు. ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అమర్నాథ్ రెడ్డి తెలిపారు

# జిల్లా పోలీస్ శాఖకు నూతన జాగిలం సోను

### నూతన జాగిలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో కేసుల చేదించి నేరస్థులను గుర్తించడంలో జిల్లా పోలీస్ శాఖ మరింత బలోపేతం అయ్యేందుకు నూతన జాగిలం 'సోను' జిల్లా పోలీస్ శాఖకు రావడం జరిగిందని జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 'సోను' అనే బెల్జియం మలనాయిస్ జాతికి చెందిన నూతన జాగిలం మంగళగిరి హెడ్ హెడ్ క్వార్టర్స్ 6 వ బెటాలియన్ (కెనైన్ ట్రైనింగ్ సెంటర్) లో 10 నెలల పాటు శిక్షణ పొందిందన్నారు. గతంలో ఒక జాగిలానికి ఒకే ట్రైనింగ్ ఇచ్చేవారని, అంటే పేలుడు పదార్థాలు గుర్తించడం లేదా ట్రాకింగ్ అంశాల్లో ఒక దానిలోనే శిక్షణలో భాగంగా నేర్పించేవారు. ప్రస్తుత జాగిలానికి రెండు అంశాల్లో ప్రావీణ్యత పొందేలా తర్ఫీదు (డ్యూయల్ ట్రైనింగ్) ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్.పి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన జాగిలం 'సోను' ను ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేసుల ఛేదనలో కీలకమైన జాగిలాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. డాగ్ స్క్వాడ్ మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ జాగిలంతో మొత్తం డాగ్ స్క్వాడ్ సంఖ్య 9 కి చేరుకుందన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ శివరాముడు,ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ పి.సునీల్ కుమార్, హ్యాండ్లర్స్ ఎన్.వి సుధీర్ రాజా జె.శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్ యజమాని పన్ను చెల్లించలేదని రెడ్ నోటీస్..!

### మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పూసలవాడ నందు గల ఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌కి సంబంధించియజమాని మున్సిపాలిటీ కి పన్ను చెల్లించకుండా బకాయి పడ్డ రూ.2,30,000లు పన్ను చెల్లించకుండా బకాయి పడ్డ విషయం మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేయగా కమిషనర్ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఫంక్షన్ హాల్‌కి పన్ను బకాయి విషయంపై ఈరోజు రెడ్ నోటీస్ ను జారీ చేశారు. నోటీసు అందిన వారం రోజులలోపు పన్ను బకాయి చెల్లించకపోతే సదరు ఫంక్షన్ హాల్ సీజ్ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆ రెండు వార్డులలో స్థలం చూపిస్తే షాపు పెట్టడానికి నేను సిద్ధం

### జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపల్ పరిధిలోని 8.9 వార్డులలో ఎక్కడ స్థలం చూపించిన అక్కడ రేషన్ షాప్ ఏర్పాటు చేయడానికి నేను సిద్ధమని జనసేనపార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన తన కార్యాలయం లో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి చేసిన ఫిర్యాదుపై జగదీష్ స్పందిస్తూ 8, 9వ వార్డుల ప్రజలకు సంబంధించిన చౌక దుకాణాన్ని దొండపాడు వంకలో పెట్టరూ అనడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అక్కడి ప్రజల ఓట్ల ఆధారంగానే మీరు కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారని గుర్తు చేశారు. అక్కడ నివసిస్తున్న వారు కూడా మనుషులే కదా అని వారిని ఇలా నిర్లక్ష్యం చేయడం ఎలా సమంజసం అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కోసం ముందుంటాను. రేషన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ప్రతి నెల 26 నుంచి వృద్ధుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేస్తున్నాం అని తెలిపారు. ప్రజలకు నిజంగానే ఇబ్బందే ఉంటే 8వ వార్డు చివరి నుంచి 9వ వార్డు చివరి వరకు మధ్యలో ఎక్కడ సౌకర్యంగా ఉంటుందో చూపిస్తే, అక్కడే రేషన్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజల సౌకర్యం కోసం అవసరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటాం అని అన్నారు.

# డెంటల్ క్లినిక్ లను సందర్శించిన జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పరిధిలోని రాఘవి మరియు శ్రీదేవి స్మైల్ డెంటల్ క్లినిక్ లను బుధవారం జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వి. మల్లేష్ సందర్శించారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, వైద్యుల అర్హత పత్రాలు, రికార్డులు మరియు రిపోర్టులను ఆయన ఎవరు చెప్పండి పరిశీలించారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల ను మర్యాదపూర్వకంగా స్వాగతించి, తగిన వైద్యం అందించాలనే ఆదేశాలు ఆయన వైద్య సిబ్బందికి అందజేశారు.అనంతరం టేకూరుపేట ఏఎన్ఎం లతో సమావేశం నిర్వహించి యువిఐఎన్ యాప్ అప్‌లోడ్ విధానంపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో డాక్టర్ శ్రీవిద్య, సూపర్వైజరీ అధికారులు సాదు వెంకటేశ్వర్లు, రఘురామ్, సరస్వతిలు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక కోటిరెడ్డి మహిళా కళాశాల నందు లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య మరియు ఇంటాక్ కడప చాప్టర్ మరియు మన నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా విద్యార్థినిలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సైకాలజిస్ట్ ఓ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలకు భయపడి చావాలనుకునుకోవడం పరిష్కారం కాదు. ప్రతి సమస్య కూడా ఎదగడానికి అదొక మార్గం వంటిదని గమనించాలి.ఇది ఎప్పుడు వస్తుంది అంటే మనము సమస్యను అధికమించి ఆలోచించగలిగినప్పుడే. అందులో ముందుగా మనం చేయవలసింది ఏమిటంటే సమస్య వచ్చినప్పుడు ఇతరులతో పంచుకోవాలి అలాగే ఆ సమస్యకు ఇప్పటివరకు ఏమైనా పరిష్కారాలు ఉన్నాయేమో తెలుసుకోవాలి.అప్పుడు మనం ఆ సమస్యను అధిగమించడానికి కావాల్సిన ఆలోచనలు, శక్తి సామర్థ్యాలు వస్తాయి. బ్రతికి జీవించాలి, బ్రతకడం కోసమే జీవించాలి, సాధించడం కోసమే జీవించాలి అని అన్నారు లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు, ప్రముఖ యోగా నిపుణులు డాక్టర్ ఆర్ రంగనాథరెడ్డి మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా ఆధ్యాత్మికంగా బలహీనపరిచే ఏ ఒక్క అంశాన్ని మనందరికి చేరనీయవద్దని ఆత్మహత్యల నివారణలో మనమందరము భాగస్వాములు కావాలని అన్నారు క్షణికావేశంలో తీసుకునేటటువంటి నిర్ణయాలలో ఆత్మహత్య కూడా అలాంటిదే అని దీని




నుంచి బయటపడడానికి క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకుంటే అదే మనము ఏవిధంగా జీవించాలో అన్ని మార్గాలను తెలియజేస్తుందని బలమైన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని భవిష్యత్తు మీద ఆశ పెంచుకున్నట్లయితే ఆత్మహత్యలకు మన దూరంగా ఉండవచ్చని కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేమన సలీం భాష గారు తెలియజేశారుఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ వారు మీ గమ్యం మీ చేతుల్లోనే అనే స్ఫూర్తిదాయక పుస్తకాలను ఉచితంగా విద్యార్థినిలకు మరియు లైబ్రరీ కూడా పంపిణీ చేయడం జరిగినది

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప సంధ్య సర్కిల్ వద్ద గల డాన్ బాస్కో ఐటిఐ వృత్తి విద్య కళాశాల యందు విద్యార్థులకు డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జిల్లా 'ఈగల్' బృందం మరియు నార్కోటి బృందము ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ తమ పాత్ర పోషించాలని అధికారులు విద్యార్థులకు సూచించారు, విద్యార్థులు, ఉపాధ్యాయులు డ్రగ్స్ నివారణలో భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జార్జ్ ట్రైనింగ్ ఆఫీసర్ కృపాకరం నార్కోటిక్ సెల్ ఏఎస్ఐ మల్లయ్య ఈగల్ బృందం సభ్యులు అయూబ్ ఖాన్, గురుశేఖర్ పాల్గొన్నారు.

# పాలతల దేవస్థానం హుండీ లెక్కింపు

## మొత్తం ఆదాయం రూ. 29,79, 565



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ పెండ్లిమర్రి మండలం గంగనపల్లి పంచాయతీ పరిధిలోని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థాన నందు గురువారం నాడు ఉదయం దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ జి మల్లికార్జున ప్రసాద్, ఆలయ కార్య నిర్వహణ అధికారి కృష్ణ నాయక్, తెలుగుదేశం పార్టీ నాయకులు శిరిగి రెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలోని వివిధ ఆలయాల హుండీ లెక్కింపు జరిగింది. ప్రముఖంగా శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం ద్వారా వచ్చిన హుండీ ఆదాయం రూ.10,22,439 అక్కదేవతల దేవస్థాన హుండీ ద్వారా వచ్చిన ఆదాయం రూ.18,35,392 శ్రీ బండన్న స్వామి దేవస్థాన హుండీ ద్వారా వచ్చిన ఆదాయం రూ. 73,508 శ్రీ పుట్ట ఆంజనేయ స్వామి దేవస్థానము హుండీ ద్వారా వచ్చిన ఆదాయం రూ.47114, అన్నదానం ద్వార వచ్చిన ఆదాయం రూ.1112, మొత్తము ఆదాయము రూ. 29, 79, 565 సుమారుగా వెండి 5.500 గ్రాములు అలాగే బంగారం 0,0,41గ్రాములు రావడం జరిగింది. కార్యక్రమము లో ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, పెండ్లిమర్రి పోలీస్ సిబ్బంది , సేవకులు, భక్తులు మరియు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పెద్ద యెత్తున పాల్గొనడం జరిగింది.

# వైవీయూలో ఆత్మహత్య నివారణ దినోత్సవం




పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం 3 ,4 యూనిట్ల ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్. కె. లలిత, డా యస్. సునీత ఆధ్వర్యంలో అత్మ హత్యల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వై వి యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ మాట్లాడుతూ ఆత్మహత్య అనేది అత్యంత కఠినమైన నిర్ణయమని తెలిపారు. మార్కులు సరిగా రాలేదని, ప్రేమ విఫలమయ్యాయని కుటుంబ కలహాలతో, సర్దుబాటు లేని కారణంగా క్షణికావేశంతో ఆత్మహత్యలు చేసుకోవడ%శీ% అనేది దేశానికి తీరని నష్టమన్నారు. ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త ఎన్. వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ సూసైడ్ అనేది చాలా తప్పు అని, భూమిపై జన్మించిన ప్రతివ్యక్తి పూర్తిగా జీవించే హక్కు ఉందన్నారు. చిన్న చిన్న కారణాలతో దేశములో ఆత్మ చేసుకోవడం వల్ల కుటుంబం, సమాజానికి క్షోభ కలిగిస్తున్నారు. డాక్టర్ సునీత మాట్లాడుతూ విద్యార్థి దశలో శారీరక మానసిక సమస్యలని ధైర్యముగా ఎదుర్కోవాలని సూచించారు. డాక్టక్. కె. లలిత మాట్లాడుతూ ఆత్మహత్య వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో ఆచార్య రియజాన్నీసా, డాక్టర్. ముని కుమారి. డా. అశ్వర్థ రెడ్డి. విద్యార్థులు పాల్గొన్నారు..

# ముగిసిన కౌన్సిల్ సమావేశం

## అజెండాలోని 12లో 11 అంశాలు ఆమోదం






ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 3:30 గంటలకు అత్యవసర సమావేశం ప్రారంభమై, మున్సిపల్ ఛైర్మన్ ఫోన్ కు సమాధానమివ్వని కమిషనర్ ఛైర్మన్ కు క్షమాపణ చెప్పాలంటూ వైసీపీ కౌన్సిలర్లు పట్టుబట్టడం, నిరసనకు దిగడంతో పాటూ కమిషనర్ క్షమాపణ చెప్పేది లేదని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, టిడిపి కౌన్సిలర్లు తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, టిడిపి కౌన్సిలర్లు కమిషనర్ ను తమ వెంట తీసికొని సభ నుంచి వెనుదిరిగి వెళ్లిపోవడంతో కమిషనర్ రవిచంద్ర రెడ్డి కౌన్సిల్ సమావేశం నిర్వహించే వరకు కౌన్సిల్ హాల్ లోనే బస చేస్తామని వైసీపీ కౌన్సిలర్లు రాత్రి మొత్తం కౌన్సిల్ హాల్ లోనే మంగళవారం రాత్రి బస చేశారు. అయితే బుధవారం మధ్యాహ్నం 1:45 నిమిషాల ప్రాంతంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది. కాగా అజెండా లోని 12 అంశాలలో ఎగ్జిబిషన్ ను పలు షరతులు చేర్చి, 4వ అంశమైన 2వ వార్డు లోని బరియల్ గ్రౌండ్ వద్ద హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటు అంశం రద్దు చేయడం మినహా మిగిలిన అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. 9వ అంశమైన ఎగ్జిబిషన్ నిర్వహణ విషయంలో ఎంట్రీ టికెట్ ?35/- లకు పెంచాలని, గత గుత్తేదారుల తరహాలో ఎగ్గొట్టకుండా నూతన గుత్తేదారు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సభ్యులు తెలిపారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన చిన్న పొరపాటు కు మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి సంజాయిషీ తెలపకపోగా సభ నుంచి బయటికి వెళ్లిపోవడం చట్ట విరుద్ధమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సభ సాంప్రదాయ బద్ధంగా జరపాలని వివరించారు. అనంతరం 13వ వార్డ్ కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ గతంలో పలువురు ఎగ్జిబిషన్ గుత్తేదారులు కొంత మొత్తాన్ని మున్సిపాలిటీకి జమ చేయలేదని, ఇకపై అలా కాకుండా పూర్తి మొత్తం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.

# ఆరోగ్యం, వ్యక్తి గత శుభ్రత పై అవగాహనా సదస్సు

కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలం న్యూట్రీషన్ నెలలో భాగంగా కార్యక్రమాలు చేయటం జరిగింది అందులో భాగంగా యన్. యఫ్. యఫ్. ప్రత్యూష మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు ఆకుకూరలు పండ్లు తీగజాతి గడ్డ జాతి ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్యం మరియు పోషక విలువలు సమృద్ధిగా అందుతయాని అలాగే పలు మోడల్స్ సూర్య మండలం ఏటీఎం మోడల్స్ వేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది ఈ మోడల్స్ లో కుటుంబానికి సరిపడే అన్ని రకాల కూరగాయలు ఆకుకూరలు సమృద్ధిగా అందుతాయి అలాగే మిగిలిన కూరగాయలు ఇతరులకు అమ్ముకొని ఆదాయాన్ని కూడా పొందవచ్చని తెలియజేశారు న్యూట్రిషన్ సిబ్బంది ఆరోగ్య మరియు పోషణ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది న్యూట్రిషన్ కార్యక్రమాలు చేయడం జరిగింది శింగరాయపల్లె గ్రామంలో లో యం. పి. పి స్కూల్ లో పిల్లలతో న్యూట్రిషన్ అండ్ ప్రకృతి వ్యవసాయ గురించి ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ చేయించటం జరిగింది. ఎగువతంబళ్లపల్లె ఎంపీపీ స్కూల్ పిల్లలతో హ్యాండ్ వాష్ గురించి పరిసరాల పరిశుభ్రత గురించి న్యూట్రిషన్ సిబ్బంది పిల్లకు ఎలా చెయాలి అనే దానిపైన చేసి చేపించడం జరిగింది అలాగే చిన్న పిల్లలో డెమో చేసి చూపించటం కూడా జరిగింది అలాగే హ్యాండ్ వాష్ చేసుకోవటం వలన దాని ఉపయోగాలు వాటి వలన నష్టాలు చెప్పటం జరిగింది ఎగువ తంబళ్లపల్లె గ్రామంలో అంగన్వాడి స్కూల్ పిల్లలకి ఆకుకూరలు కురయలతో యాక్టివిటీ చేయించటం జరిగింది.ఎగువ రామాపురం లో హై స్కూల్ లో కిశోర బాలికలకు రక్త హీనత గురించి అవగాహనా చేయటం జరిగింది పర్సనల్ హైజీన్ గురించి చెప్పడం జరిగినది



ఫార్మర్ న్యూట్రిషన్ స్కూల్ లో చిరుధాన్యాలతో వంటలు రాగికుడుములు చేసి చూపించడం జరిగినదిఈ విధముగా తినడం వలన ఆరోగ్యం గా వుంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెచ్. యం. మెర్సీ మాలిని పాల్గొని ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన పిల్లలు అవగాహన మరియు బాధ్యత కూడా తెలుస్తుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని అభినందించడం కూడా జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కూడా పాల్గొని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డి.యం.యం.టి. రాజశేఖర్ రెడ్డి యన్.యఫ్.యఫ్ వినీల, ప్రజ్వని, లావణ్య, సోనీ యూనిట్ ఇన్చార్జి రామకోటి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు పంట నమోదు తప్పనిసరి

## మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి

మైదుకూరు మేజర్‌న్యూస్ : ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన ఉల్లి, పసుపు, వరి, మొదలైన పంటలకు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఈ. బాల గంగాధర్ రెడ్డి తెలిపారు. బుధవారం మైదుకూరు మండలం నంద్యాలంపేట రైతు సేవా కేంద్రం పరిధిలోని శ్రీరామ్ నగర్ మరియు కొత్తపల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేయించుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే పథకాలు పొందాలంటే పంట నమోదు ప్రామాణికం అని , కావున ప్రతి ఒక్కరు పంట నమోదు చేయించుకోవాలన్నారు. యూరియా అవుట్ రీచ్ ప్రోగ్రామ్ నందు యూరియాను సిఫారసు చేసిన మోతాదులో ఎకరానికి 70 కిలోల చొప్పున మాత్రమే మూడు దఫాలుగా వాడాలని, యూరియా కొరత లేదని తెలియజేశారు. అవసరానికి మించి వాడితే చీడపీడల ఉధృతి ఎక్కువ అవుతుందని, నేల స్వభావం మారిపోతుందని తెలియజేశారు. ఇఫ్కో కంపెనీ వారు నానో యూరియాను అర లీటరు ఒక ఎకరా వరి పొలంలో పిచికారి చేసుకోవడానికి సరిపోతుందని తెలియజేశారు. రైతులు యూరియా చల్లే బదులు కనీసం ఒకసారి లిక్విడ్ వాడితే యూరియా వాడకం ను తగ్గించవచ్చని ప్రతి రైతు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పని సరిగా నగదు బిల్లు ,రసీదు తీసుకొని భద్రపరచుకోవాలన్నారు.అన్నదాత సుఖీ భవ,పియం కిసాన్ డబ్బులు పడని రైతులు ఆయా గ్రామాల రైతు సేవా




కేంద్ర సిబ్బందిని సంప్రదించి ఆధార్ నెంబర్ తెలిపి పోర్టల్ లో స్టేటస్ చూసుకోవాలన్నారు.ప్రకృతి వ్యవసాయ పద్దతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ప్రతి రైతు రాబోయే రోజుల్లో సహజ సిద్ద పద్దతుల ద్వారా పంటలు సాగు చేసి పండిస్తే వాటికి మంచి డిమాండు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. మధుసూదన్ రెడ్డి, పకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు

## లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా త్రాగునీరు, సాగు నీరు ఇవ్వండి..!



**కలసపాడు మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి మాజీ సర్పంచ్ రమణారెడ్డి మాట్లాడుతూ కలసపాడు మండలం తెల్లపాడు గ్రామ పంచాయతీలో తెలుగుగంగ ఎడమ కాలువ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార నీటిని తరలించి తెలుగు గంగ కాలువ పై భాగాన ఉన్న తడుకువాగు చెరువు, తిక్కమ చెరువు, మేలకుంట చెరువు, దూలంవారిపల్లె చెరువు,తదితర ఏడు చెరువులు నింపి త్రాగు నీరు సాగునీరు సమస్య పరిష్కరించి కలసపాడు, కాశినాయన మండలాల్లోని అనేక గ్రామాల ప్రజలను రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని గత 20 సంవత్సరాలనుండి అనేక మార్లు, అధికారుల, రాజకీయ నాయకుల దృష్టికి తీసుక వెళ్లిననూ పరిష్కరించ లేని సమస్యను గత ప్రభుత్వంలో, కడప పార్లమెంట్ సభ్యులు,పెద్దలు వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ, డి.సి.గోవింద రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా తదితరనాయకులు కలసిన ఒక వేదిక పై రైతులందరిది, సమస్యను వారి దృష్టికి తీసుక వెళ్లిన సుమారు 75రోజుల లోపల యుద్ధ ప్రాతిపదికన,సంబంధిత అధికారులచే, పనులు, 18 కోట్ల రూపాయలు,ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార చెరువులకు,ఎన్నికలకు ముందే, తెలుగుగంగ ఎడమ కాలువ నీరు చెరువులకు, విడుదల చేసి, త్రాగునీరు,సాగునీరు సమస్య నుండి రైతులను, రైతుకూలలను,ఆదుకున్న ఘనత వై యస్ ఆర్ సీపీ పార్టీ నాయకులదే. కానీ పై సమస్య గురించి,ఏ నాడు పట్టించుకోని, స్థానిక టీడీపీ నాయకులు, తాలూక నాయకులతో ఎన్నికల తర్వాత కొన్ని నెలలకు చాల అట్టాహాసంగా, రీ,ఓపెన్ చేసి పూలమాలలు వేసి సంకలు గుద్దుకొని సంతోష పడినారు. ఇటీవల సుమారు 25 రోజుల కిందట తెలుగుగంగ ఎడమ కాలువకు నీరు వదలినారు. ఇప్పటికి ఒక్క చుక్క నీరు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార వదలలేదు.మోటర్లు రిపేరి,ట్రాన్సుఫార్మర్ రిపేరి అని కాలయాపన చేస్తున్నారు,గత ప్రభుత్వం త్వరితగతిన పనులు పూర్తి చేయుటకు తన స్వంత పొలం ఇచ్చి సహకరించినందుకు అక్కడ వాచ్ మెన్ గా పనిచేస్తున్న ఒక పేద నిరుద్యోగ రైతు బిడ్డపై కక్ష కట్టి రాజకీయ అధికార బలంతో అధికారులపై వత్తిడి తెచ్చి,అతనిని తొలగించిన అధికార పలుకుబడి ఇప్పుడు ఏమైంది కేవలం కక్ష సాదింపుకు తప్ప, పేద ప్రజలకు, రైతులకు మీరు మీ నాయకులు ఉపయోగ పడరా?ఈరోజు రైతులు,ఎంత పెద్ద యెత్తున మొత్తుకున్నా మీకుచలనం రాదా?,ఇప్పటికైన సంబంధిత అధికారులు , అధికార పార్టీల నాయకుల చొరవ చూపి చెరువులకు నీరు విడుదల చేయనిచో ప్రజలు రైతులు, రైతుకూలీల తరుపున వైయస్ఆర్‌సీపి పోరాటాలు చేయాల్సి వస్తుందని తెల్లవాడు మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి ఆరోపించారు.

## జడ్పీ హైస్కూల్లో ఎస్‌టియు సభ్యత్వ నమోదు




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఎస్ టియు దువ్వూరు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, నాగరాజుల ఆధ్వర్యంలో దువ్వూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత నమోదు చేపట్టారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరు హైస్కూల్‌తో పాటు మాచనపల్లె, నీలాపురం, పుల్లారెడ్డి పేట, చల్లబసాయపల్లె,గుడిపాడు,చింతకుంట హైస్కూల్ లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామ మోహన్‌లు మాట్లాడుతూ విద్యా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎస్ టియు కృషి చేస్తుందని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న డిఏలు చెల్లించాలని,ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పెన్షన్ వర్తింపజేయాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టియు మైదుకూరు రీజియన్ రాష్ట్ర కౌన్సిలర్ పాలకొండయ్య,విశ్రాంత ఉపాధ్యాయులు చిరిపిరెడ్డి వీరారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర బాబు, రమేష్ బాబు,రవికుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

## నేడు గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు ఇంటర్వ్యూ

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ళలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న హిస్టరీ లెక్షరర్ పోస్టుకు గెస్ట్ ఫ్యాకల్టీని నియమించుటకై పత్రికా ప్రకటన ద్వారా అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించిన సంగతి విదితమే. గెస్ట్ ఫ్యాకల్టీ ఎంపిక కళాశాల విద్యా శాఖ, కమీషనర్ వారి నియమ, నిబంధనల ప్రకారం నిర్వహించబడును.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రేపు అనగా 11-09-25 వ తేదీన ఉదయం 10:30 ని"లకు కళాశాలలో జరగబోవు ఇంటర్వ్యూ మరియు 'డెమో' కు హాజరు కావలెనని తెలిపారు.

# విలువైన జీవితాన్ని.. క్షణికావేశానికి బలి చేయవద్దు..!

### సమస్యకు చావు పరిష్కారం కాదు - మానసిక ఆరోగ్యం పై అవగాహన అవసరం.

### రండి.. ఆత్మహత్య రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేద్దాం - ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ అవగాహన సదస్సు.

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ వన్ అండ్ టు మరియు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ' అవగాహన సదస్సును నిర్వహించటం జరిగినది. ఈ సదస్సు లో ముఖ్య వక్తగా జన విజ్ఞాన వేదిక ,యాంటీ సూసైడ్ ఫోరం, రాష్ట్ర కన్వీనర్ 'పి.సనావుల్లా' మాట్లాడుతూ " ప్రాణాలను కాపాడుకుందాం,జీవితం అమూల్యం, సమస్యలు తాత్కాలికం, సమస్యలకు చావు పరిష్కారం కాదని, మానసికంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడు మరియు కుటుంబము, సమాజ సహకారంతో ఆత్మహత్యలను నివారించవచ్చు అని క్షణికావేశంలో విచక్షణాశక్తి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అందులో యువకులు ఎక్కువని ఆవేదనను వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా యేటా 35 వేల మంది ఆత్మహత్య లు చేసుకుంటున్నారని, గంటకు 14 హత్యల చేసుకుంటున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు.వైస్ ప్రిన్సిపల్ డా.సి.బాల నారాయణ మాట్లాడుతూ వంటరి కుటుంబ వ్యవస్థ వలన ఎలాంటి బాధలు వచ్చినా మద్దతుగా నిలిచేవారు లేక,ఆత్మ ధైర్యాన్ని నింపేవారు లేక మానవుడు చనిపోతున్నాడు అని తెలియజేశారు. ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ "మరణం అనేది తథ్యం.. అయితే ఆ మరణం సహజం అయితేనే జీవితానికి సార్థకత,నేటి సమాజంలో జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న ఆటుపోట్లను




ఎదుర్కొనలేక మారుతున్న జీవన పరిస్థితులలో మనిషి మనోధైర్యాన్ని కోల్పోతున్నారు. చిన్న చిన్న సమస్యలను సైతం భూతద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మేధస్సు కలిగిన మనిషి బతకటానికి మనోధైర్యం కలిగి ఉండాలి అని తెలియజేశారు. ఎన్.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సృష్టిలో ఏ ఒక్క ఇతర జీవి కూడా ఆత్మహత్యలకు పాల్పడటం లేదు ఆవేదన,ఆవేశం, ఆక్రోషం, అనిచ్చితి, అభద్రత పరిస్థితుల నుండి బయటపడే మార్గాన్ని ఆలోచించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## హెూమ్ గార్డు కుటుంబానికి ఆర్థిక సాయం



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూ మ్ గార్డుగా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన ఎస్.రఘువర్మ(హెచ్ జి 486) కుటుంబానికి జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని బుధవారం పోలీస్ కార్యాలయంలో అందచేశారు. హెూంగార్డ్ రఘువర్మ సతీమణి కె.విజయమేరికి జిల్లా ఎస్.పి పోలీస్ వితరణ నిధి నుండి ఈ మొత్తాన్ని అందచేశారు. ఈ సందర్భంగా హెూంగార్డు కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏ.ఓ కె.వెంకటరమణ, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఈ.సి మెంబర్ ఏప్రిన్ పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ

### అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో విధ్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ అన్నారు. బుధవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 9, 10 వ తరగతి చదువుతున్న దాదాపు 310 మంది విద్యార్థినిలకు పరిక్షల ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం దాతలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. దాతల దాతృత్వం మరవలేనిదని, ఈ కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. హెచ్‌ఎం నాగాంజనేయులు, అవోపా గౌరవాధ్యక్షుడు పుల్లగూర గోవర్ధన్, ఉపాధ్యక్షుడు ద్వారకనాథ్, కార్యదర్శి కృష్ణ కిషోర్, శివ కిరణ్, పుల్లగూర అరవింద్, శ్రీరామ్ గౌతమ్, పెద్ద రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## 12న ఉచిత వైద్య శిబిరమును దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోండి

### డాక్టర్ శ్రీనివాసులు



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** 12వతేదీన నిర్వహించు ఉచిత వైద్య శిబిరమును దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. బద్వేల్ స్థానిక మైదుకూరు రోడ్డు లో ఉన్న డాక్టర్ శ్రీను హాస్పిటల్ నందు దివ్యాంగుల పోరాట సమితి నాయకులుతో సమావేశం పరచారు.ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్పసేవ అన్నారు. ఈ శిబిరంలో దివ్యాంగుల అందరూ పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ శ్రీను హాస్పిటల్ నందు డాక్టర్ డి. ఇంద్ర నీలామణి ఎంబిబిఎస్ (ఫిజిషియన్) మరియు డాక్టర్ డి. భరణి శ్రీ హంసిని ఎంపిటి, ఎంఐఏపి, డాక్టర్లతో దివ్యాంగులకు ఎముకల సాంద్రత, షుగర్, బిపి వైద్య పరీక్షలు చేయడం తో పాటు క్యాల్షియం మాత్రలు ఉచితంగా ఇస్తామని అన్నారు. బద్వేల్ మైదుకూరు రోడ్డు పోలేరమ్మ గుడి ఎదురుగా ఉన్న డాక్టర్ శీను హాస్పిటల్ నందు12వ తేది శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల గంటల వరకు దివ్యాంగుల ఉచిత వైద్య శిబిరమును ఉంటుందని దీనిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు చింతకుంట రఫీ, గంగనపల్లి మురళి, ప్రసాదు, మౌలాలి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అమలులో 30 పోలీస్ యాక్ట్

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా 30 పోలీస్ యాక్ట్ మేరకు నిబంధనలు అమలులో ఉన్నాయని జిల్లా పోలీస్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోల కు అనుమతి లేదన్నారు. ప్రజా ప్రతినిధులు, ఎవరైనా పరిమిత సంఖ్య లో అధికారులకు వినతి పత్రం ఇవ్వాలనుకుంటే ఇవ్వవచ్చన్నారు. 30 పోలీసు యాక్ట్ అమలును ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని జిల్లా పోలీస్ అధికారి తెలిపారు. ప్రజల యొక్క శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకున్న నిర్ణయం కావున అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన వారు సహకరించాలని జిల్లా పోలీస్ అధికారి విజ్ఞప్తి చేశారు.

## మా జీవనోపాధికి ఆటంకం కలిగించవద్దు

### నాయి బ్రాహ్మణుల వేడుకలు - సమస్యను ఎమ్మెల్సీ దృష్టికి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలానికి చెందిన నాయిబ్రాహ్మణ కులస్తులు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ మా పూర్వీకుల కాలం నుండి క్షవరం వృత్తిని నమ్ముకుని దాదాపు 55 షాపులను నడుపుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నామని, అదనంగా వాయిద్య సేవలు, శుభకార్యాలలో మంగళి విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అయితే ఇటీవల రంగసముద్రం పంచాయతీ పరిధిలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ పక్కన అగ్రకులస్తులు సెలూన్ షాప్ ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలా చేయడం వలన మా జీవనాధారాన్ని దెబ్బతీసే అవకాశాలు ఉన్నాయి. కావున దయచేసి అనుమతి ఇవ్వకుండా మా వృత్తి రక్షణకు సహకరించగలరని నాయి బ్రాహ్మణులు వివరించారు. నాయి బ్రాహ్మణుల వినతిని ఆలకించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ మీ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాను. మీ జీవనోపాధికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# డిజిటల్ లావాదేవిలే ఆర్థిక ప్రగతికి మలుపు

### హెడ్స్ కోఆర్డినేటర్ కె.ఉదయ్ కుమార్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** డిజిటల్ లావాదేవీలే ఆర్థిక ప్రగతికి మలుపు అని హెడ్స్ కోఆర్డినేటర్ కె. ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం దువ్వూరు మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో డిజిటల్ లావాదేవీలు మరియుసైబర్ నేరగాళ్లపట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెడ్స్ కోఆర్డినేటర్ కె. ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు చింతకుంట గ్రామం నందు నందు హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ వారి సౌజన్యంతో డిజిటల్ లావాదేవీలు. సైబర్ క్రైమ్స్ పై గ్రామ ప్రజలకు పొదుపుసంఘాలమహిళ లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్య జీవితములో ప్రతి ఒక్కరు డిజిటల్ లావాదేవీలు డిజిటల్ పేమెంట్స్ ద్వారా సమయాన్ని ఖర్చులుఆదా చేసుకోవచ్చని సైబర్ నేరగాళ్ళు వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ కు ఎటువంటి సమాచారం తెలియజేయకూడదని . డిజిటల్ లావాదేవీలు ఎంతో అవసరం తమ కుటుంబ సభ్యులకు తమ పిల్లలకు డిజిటల్ పేమెంట్ ద్వారా త్వరితగతిన డబ్బులు పంపించుకోవడం బ్యాలెన్స్ తెలుసుకోవడం బ్యాంకుకు రాకుండా సమయాన్ని వృథా చేసుకోకుండా డిజిటల్ లావాదేవీల ద్వారా ప్రతి ఒక్కరూ కూడా ఆర్థిక లావాదేవీలు కొనసాగించడమే ఆర్థిక అక్షరాస్యతకు మూలం, అలాగే డిజిటల్ లావాదేవీలు పట్ల అప్రమత్తంగా ఉంటు సైబర్ ఆర్థిక నేరాల పైన అవగాహన పెంపొందించుకుంటూ మన తోటి వారికి తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంటు బ్యాంకు సేవలను పొందుతూ బ్యాంకు యొక్క సామాజిక పథకాలను ఇన్సూరెన్స్ పథకాలను ప్రతి ఒకరు తీసుకోవాలని బ్యాంకు సేవలను సద్వినియోగము చేసుకోవాలన్నారు . పంచాయతీ కార్యదర్శి ధనేష్. మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ఆర్థిక




లావాదేవీలు కొనసాగిస్తూ, పొదుపు మహిళలు సైబర్ క్రైమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని మొబైల్ గేములు స్క్రీన్షాట్లు సోషల్ మీడియాలో ఫిషింగ్ కాల్స్ ఫిషింగ్ కాల్స్ లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా ఉండాలని, పొదుపు గ్రూపు సభ్యులు బ్యాంకుల ద్వారా పొదుపు డబ్బులు దాచుకుని దానిపట్ల ఏటీఎం కార్డులు మొబైల్ బ్యాంకింగ్ పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ కు గురైన వారు 1930 టోల్ ఫ్రీ ఫోన్ కాల్స్ ద్వారాఫిర్యాదుచేయాలన్నారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించే పోస్టర్స్ పాంప్లెట్స్ ను విడుదల చేశారు ,రాట సంస్థ కళాకారుల బృందం సైబర్ క్రైమ్స్ పై తమ పాటల ద్వారా అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో వెలుగు సిసి రాజా. సుబ్బరాయుడు పొదుపు సంఘాల మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందించాలి

### ఆర్టీపీపీ సీఈ వాసుదేవరావుకు వినతి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఆర్టీపీపీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్, సమాన పనికి సమాన వేతనం , దీర్ఘకాలిక సమస్యలపై స్పందించి యాజమాన్యానికి మా డిమాండ్స్ ని తెలియపరచాలని అన్నారు. బుధవారం తెలుగునాడు విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రాంతీయ నాయకులు ఆర్టీపీపీ చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలుగునాడు విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈనెల 17వ తేది నుండి 24వ తేది వరకు దశల వారి కార్యాచరణను రాష్ట్ర సంఘం పిలుపునిచ్చిందని అన్నారు. 25వ తేది లోపు యాజమాన్యం సమస్యలు పరిష్కార దిశకు రానిపక్షంలో తదుపరి కార్యాచరణ పలకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ప్రాంతీయ అధ్యక్షులు బి.మనోహర్, కార్యదర్శి సీవీ వీరారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్.జగదీశ్వర్ రెడ్డి, ట్రెజరర్ పార్థసారధి నాయుడు. కాంటాక్ట్ కార్మిక సంఘం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రాంతీయ అధ్యక్షులు పొట్టిపాడు బాబు, కార్యదర్శి కేతు శివ ప్రకాష్ రెడ్డి, ఇతర ఉద్యోగులు కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

### ఏఐటియూసి రాష్ట్ర నాయకురాలు ఎస్.మంజుల



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుదామని, తమ హక్కుల కోసం ఉద్యమిద్దామని ఏఐటియూసి రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ఎస్.మంజుల అన్నారు. బుధవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని సిఐటియులో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏఐటియూసిలో చేరారు. వీరిని సాదరంగా ఆహ్వానం పలికి కండువా ధరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో లేనిపోని యాప్ లపైన అధికారులు, నాయకుల వేధింపులపై, సమస్యల పరిష్కారమే ఏఐటియూసి ప్రధాన లక్ష్యమన్నారు. దాదాపు వందేళ్ల నుంచి కార్మికుల పక్షాన నిలబడి హక్కుల కోసం ఏఐటియూసి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆ యూనియన్ లో చేరిన శాంతకుమారి, శ్రీవాణి, లలిత, ప్రశాంతి, విజయమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యలపై నిరంతరం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఏఐటియూసిలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా, ప్రభావతి, సరస్వతి, శైలజ, లక్ష్మిదేవి, నాగేశ్వరి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా ఇవ్వాలి

### డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు

### శిక్షణలో భాగంగా సిఆర్పీలకు ప్రజల్లో అవగాహన కల్పించిన డిప్యూటీ ఎంపీడీవో



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** ఇళ్లల్లో తడి చెత్త పొడి చెత్తను వేర్వేరు డబ్బాలలో వేసి ఇవ్వాలని డిప్యూటీ ఎంపీడీవో జి.సురేష్ బాబు సూచించారు. చెన్నూరులోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో స్వయం సహాయక సంఘాలలోని సిఆర్పి లకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణలో భాగంగా బుధవారం చెన్నూరు,కమలాపురం,పెండ్లిమర్రి,చాపాడు మండలాల వారికి తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు. శిక్షణ తరగతులలో భాగంగా సిఆర్పి లతో కలిసి క్షేత్రస్థాయిలో తడి చెత్త పొడి చెత్త ఎలా సేకరించాలి ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. రెండు బుట్టలతో అవగాహన సిఆర్పీలకు వివరించారు. స్వచ్ఛ ఆటోతో పాటు హరిత రాయబారులకు ప్రజల ఇళ్ల వద్ద వచ్చినప్పుడు కొంతమంది తడి పొడి చెత్తలను ఒకే బుట్టలో వేసుకొని వచ్చి ఇస్తున్నారని అలా కాకుండా వేర్వేరు బుట్టలలో ఏలా వేరు చేయాలో ప్రత్యక్షంగా చేసి చూపించారు. భూమిలో కలిసిపోయే కూరగాయల వ్యర్థాలు,పండ్ల వ్యర్థాలు,కుళ్ళిన పండ్లు ఇంట్లో మిగిలిన ఆహార పదార్థాలను ఒక బుట్టలో వేయాలని,తిరిగి ఉపయోగపడే కాగితాలు, అట్టలు,గాజు ప్లాస్టిక్ డబ్బాలు, ఇనుప ముక్కలు మరో డబ్బాలో వేయాలని అవగాహన కల్పించారు. తడి పొడి చెత్తను వేరుచేసి రెండు డబ్బాలలో ఇస్తే స్వచ్ఛ రిక్షాల ద్వారా హరిత రాయబారులు తీసుకుంటారన్నారు. ఇందుకు అన్ని కుటుంబాల వారు సహకరించాలన్నారు. అలా కాకుండా తడి పొడి చెత్తను ఒకే డబ్బాలో ఇవ్వడం ద్వారా వేరు చేసే సేంద్రియ ఎరువుగా మార్చేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ శిక్షణ తరగతులలో ట్రైనర్ గురువేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, కార్యదర్శులు,హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ సంరక్షణ శిశు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### అదనపు జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిబాబు

**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ :** మాతృ సంరక్షణ శిశు సంరక్షణ చేయడము ప్రతి ఒక్కరి బాధ్యత. అదనపు కడపజిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారిడాక్టర్ రవిబాబు అన్నారు . బద్వేల్ మండలం తొట్టి గారిపల్లి లో మాతా శిశు సంరక్షణ కార్యక్రమం, మరియు అన్ని జాతీయ కార్యక్రమం పైన డాక్టర్ రవిబాబు అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కడప వారు పాల్గొని,రివ్యూ సమావేశం జరపడమైనది ఈ సమావేశంలో డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ని మరియు బాలింతలను చిన్న పిల్లలను రీప్రొడక్ట్ అండ్ చైల్డ్ హెల్త్ లో నమోదు చేసి నూటికి నూరు శాతం జరిగేటట్టు చూసుకొని సర్వీసెస్ అన్ని కూడా నూటికి నూరు శాతం జరగవలెనని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది, వ్యాధి నిరోధక టీకాలు వేసిన వెంటనే యువిన్ పోర్టల్లో ఎంటర్ చేయాలి, అదేవిధంగా ఆస్పత్రులు కాన్పు పెంపొందించాలని మాతృ మరణాలు శిశు మరణాలు లేకుండా చూడాలని మండలం పరిధిలో ఉన్నటువంటి గ్రామాల లో కీటక జనిత వ్యాధులైనటువంటి మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా జ్వరాలు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలియజేసి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రా మాల నందు క్షయ వ్యాధి రిజిస్ట్రే షన్ పెంపొందించాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది, ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జి రాజేష్ కుమార్ డిప్యూటీ హెల్త్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య ఏఎన్ఎమ్స్ పిఎస్‌సి సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలకు సబ్సిడీ రుణాల కల్పన



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వేల్పుల గ్రామం లో గ్రామ సమాఖ్య కార్యవర్గ సమావేశము ను బుధవారం వేల్పుల గ్రామసంఘము అధ్యక్షురాలు జుబేదా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం కార్యక్రమంలో మహిళలకు సబ్సిడీ రుణాల కల్పన సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతాలలో డ్వాక్రా మహిళల వ్యాపార,జీవనోపాది మెరుగుదలకు బ్యాంకుల ద్వారా రుణాలు అనుసంధానం చేయడం జరుగుతుందని వివరించారు. డ్వాక్రా మహిళలలో పౌష్టికాహార లోపం నివారణకు కిచెన్ గార్డెన్ మరియు పెరటి కోళ్ల పెంపకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ కోణాహరికృష్ణ గ్రామ సమాఖ్య అసిస్టెంట్ శాంతి గ్రామ సమాఖ్య కార్యవర్గ సభ్యులు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం




**వేముల. మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక సిద్ధం రెడ్డి పల్లి గ్రామంలో బుధవారం ఉదయం పొలం పిలుస్తుంది కార్యక్రమం ను వేముల మండల వ్యవసాయ అధికారి జిపి ఓబులేష్ ఆద్వర్యం లో నిర్వహించరు.ఈ సందర్బంగా రైతులతో మండల వ్యవసాయ అధికారి జిపి ఓబులేష్ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు వాటి ప్రయోజనాల గురించి రైతులకు సవివరంగా వివరించారు. రాగి కొర్ర సామ ఊదా అరిక వరిగా సాగు చేసి మంచి దిగుబ డు లు సాధించవచ్చు అని అన్నారు. అంతేకాకుండా పంట మార్పిడి చేయడం వలన భూమి సారవంతత పెంపొందించబడును అని అన్నారు.విస్తరణ అధికారి సురేష్ అరటి తోటలో సర్పి లాకార తలదోమ ఆశించిన యెడల నివారణకు మందు లేదు అని కావున రైతులు అజాడి రక్తిన్ ( వేప నూనె) ప్లస్ సర్ఫ్ 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని పసుపు రంగు జిగురటలు అరిటాకులకు తగిలించాలి అని సూచించడం జరిగింద.ఈ కార్యక్రమంలో విహెచ్ఏ లక్ష్మి, సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## తాళ్లపల్లి పిహెచ్సిలో రివ్యూ మీటింగ్

### సర్వే, ఆభా ఐడీ లింక్ చేయాలని ఆదేశం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మండలంలోని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.ఖాజా మొహిద్దీన్, సిబ్బందికి ఆల్ ఇండికేటర్స్ పై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ప్రతి ఇంటింటికీ వెళ్లి లార్వా, ఫీవర్ సర్వేలు, గర్భిణీ స్త్రీలకు 12 వారాల్లోపే నమోదు చేసి ఆభా ఐడీని అనుసంధానం చేయాలని, హైరిస్క్ కేసులను గుర్తించాలని ఆదేశించారు. యూవిన్ ల్లో ప్రతి బిడ్డను నమోదు చేసి వ్యాధి నిరోధక టీకాలు వేయాలని, ఎలిజిబుల్ కపుల్ సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి పిహెచ్సి వైద్యులు డా.సుభాషిణి, నిహారిక, శాంతి, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, ఫకృద్దీన్, అంకయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లంపల్లె ఎస్సి కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తా

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంపల్లి ఎస్సీ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు నందిస్తానని ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ భరోసా ఇచ్చారు.ఎస్ సి కాలనీకి చెందిన ప్రజలు తమ కాలనీ నందు రోడ్లు మరియు విద్యుత్ సమస్యలు ఉన్నాయని ఆ గ్రామ నాయకుడు మూలే హజరత్ రెడ్డి ధ్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ నిరంజన్ రెడ్డిని మరియు విద్యుత్ ఏడి శ్రీకాంత్ తో వెళ్లి పరిశీలించి తగిన చర్యలు తీసుకోమని ఆదేశించటం జరిగింది.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుధవారం సంబంధిత అధికారులు ఆయా గ్రామానికి వెళ్లి పరిశీలించి వీలయినంత త్వరగా రోడ్లు మరియు డ్రైనేజి లు ఏర్పాటు చేయిస్తామని, అలాగే అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వటం జరిగింది. ఈ సందర్బంగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు ఎల్లంపల్లె ఎస్ సి కాలనీ ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణను ఆపాలి

### బిఎస్పీ జిల్లా ఇన్చార్జ్ బాలచంద్ర



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ) మోడల్ ద్వారా నిర్వహించాలనే నిర్ణయాన్ని బీ ఎస్పీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఎస్ పి జిల్లా ఇంచార్జి బాలచంద్ర తెలిపారు బుధవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వమే, వైద్య విద్యను ప్రైవేట్ వ్యాపార వర్గాల చేతికి అప్పగించడం రాష్ట్ర ప్రజలను ఆందోళన కలిగిస్తోందని అన్నారు, ప్రజలకు నాణ్యమైన వైద్య విద్య అందించాలి అంటే అది ప్రభుత్వ భాధ్యత. కానీ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తీసుకు రావడం వల్ల, వైద్య విద్య పూర్తిగా లాభాపేక్షల వ్యాపారంగా మారుతుందని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు అవకాశాలు తగ్గిపోతాయనారు, వైద్యం ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళితే వైద్య కళాశాల ఫీజులు పెరగడం వల్ల సామాన్య విద్యార్థులకు డాక్టర్ అవ్వడం కష్టతరం అవుతుందని, మెడికల్ సేవలు కూడా వ్యాపార ధోరణిలోకి వెళ్లి, ప్రజా ఆరోగ్య రంగం మరింత దెబ్బతింటుందని ఆయన తెలిపారు ,కనుక ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన తెలిపారు మెడికల్ కాలేజీలు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండాలని ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య విద్య, వైద్య సేవలను కాపాడాలని ప్రభుత్వం తన బాధ్యతను మరవకుండా, ప్రజా ప్రయోజనాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలని,లేకుంటే ఉద్యమ పథంలోకి వెళ్లక తప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర, జిల్లా అడ్వైజర్ రెడ్డయ్య కమలాపురం అసెంబ్లీ అధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొట్టిన స్కూల్ వ్యాన్



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తప్పెట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిపై బుధవారం సాయంత్రం విజ్ఞాన్ పాఠశాల స్కూల్ వ్యాన్ అదుపుతప్పి డివైడర్ ఢీకొట్టింది, ఈ సంఘటనలో స్కూల్ వ్యాన్ లో ప్రయాణిస్తున్న విద్యార్థులకు గాయాలయ్యాయి, గాయాలైన విద్యార్థులను చికిత్స నిమిత్తం కడపలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, మరింత సమాచారం తెలియాల్సి ఉంది..

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల పనితీరుపై సమీక్ష



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. నాగరాజు బుధవారం మధ్యాహ్నం చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని పది ఏఎన్ఎం లు మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.విధివిధాల కార్యక్రమాల అమలుపై సమగ్రంగా పరిశీలించిన ఆయన, త్వరలో ప్రారంభం కానున్న "రిప్రొడక్టివ్ అండ్ చైల్డ్ హెల్త్ 2.0" పై వివరించారు. అర్హత కలిగిన ప్రతి దంపతిని అభా ఐడి ద్వారా తప్పనిసరిగా నమోదు చేయాలని, దీని ద్వారా వారి ఆరోగ్య చరిత్ర, వైద్య రికార్డులు మరింత సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని అన్నారు.డా. నాగరాజు అనంతరం గర్భిణీ స్త్రీల నమోదు, ఏఎన్ఎం ల సేవలు, సంస్థాగత ప్రసవాలు, అలాగే టీకాల పంపిణీ తదితర అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు. యువిన్ పోర్టల్‌లో డేటా నవీకరణపై అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది సక్రమ సమన్వయంతో పనిచేయాలని, సమన్వయం లేకుండా ఇతరులకు ఆటంకం కలిగించే సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతిమంగా, కొన్ని ప్రమాణాల్లో మెరుగైన సేవలందించిన సిబ్బందిని అభినందించిన ఆయన, మంచి సేవలందించే అధికారులకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె పి హెచ్ సి వైద్యాధికారి డా. రాఘవేంద్ర, భగత్‌సింగ్ నగర్ పీ హెచ్ సి వైద్యాధికారి డా. మానస, జిల్లా ఆరోగ్య పర్యవేక్షకులు రాఘవ, ఇతర సిబ్బంది, పర్యవేక్షణ బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను సన్మానించిన దేవస్థానం కమిటీ ఛైర్మన్ వీరనారాయణ



**చాపాడు మేజర్‌న్యూస్ :** అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ నియమితులైన పెరుగు వీరనారాయణ బుధవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను ప్రొద్దుటూరు లోని తన నివాసములో కలిసి కృతజ్ఞతలు తెలియజేసి అనంతరం ఎమ్మెల్యేను దుస్సాలువ మరియు పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మేకల బాబు, గుత్తి వీరనారాయణ, సుధాకర్ రెడ్డి, లంకెల జయరామ్ మారుగాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్త మదన్ మోహన్ రెడ్డి మృతి

### మూతదేహానికి పూలమాలవేసి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం, సంగటి తిమ్మాయి పల్లె గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, పోలు మదన మోహన్ రెడ్డి అనారోగ్య కారణాల దృష్ట్యా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచిన మైదు కూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైయస్ఆర్సీపీ రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చేర్మెన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి. ముద్దు దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వి. వి.స్వామి, చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి, మీర్జాఖాన్ పల్లె ఎంపీటీసీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, అన్నపు శాస్త్రపుపల్లె సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డి, కార్యకర్తలు నివాళులర్పించారు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కుక్కల బెడద



## ఆగస్టులో చెన్నూరు సీహెచ్‌సీలో 72 కుక్కకాటు కేసులు

## రాత్రి అరుపులు... పగలు దాడులు

## పిక్కలు పీకుతున్న కుక్కలు

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలో వీధి కుక్కలు బెడద తీవ్రంగా ఉంది.కుక్కల సంచారం వల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయ పడుతున్నారు.వీధుల్లో ఎక్కడపడితే అక్కడ ఉండే కుక్కలు దారిన పోయే వారిపై దాడి చేసి కరుస్తున్నాయి. వాహనాల పై వెళ్లే వారిని కూడా వెంబడించి కరుస్తున్నాయి.రాత్రి పూట అరుపులతో ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.గ్రామాల్లో కుక్కల బెడదే ఎక్కువగా ఉందని ఆయా ప్రజలు ఆందోళన చెందుతున్నారు.పాఠశాలలకు వెళ్లే పిల్లలు,వృద్ధులు కుక్కల బెడదతో మరింత బెంబేలెత్తుతున్నారు.రాత్రిళ్ళు వాహనాలపై ప్రయాణించే వారిని కుక్కలు గుంపులుగా వెంబడించి గాయపరుస్తున్నాయని దీంతో వాహనదారులు క్రింద పడి గాయాల పాలైన సంఘటనలు లేకపోలేదు.కుక్కల సమస్యపై పలు గ్రామస్థులు పంచాయతీల్లో సర్పంచ్‌లు,కార్యదర్శులకు దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ పంచాయతీలలో నిధులు లేక ఫలితం ఉండటం లేదని ప్రజలు అంటున్నారు. మండలంలో కుక్కకాటు కేసులు జూన్ లో 58,జులై లో 57,ఆగష్టు నెలలో 72,సెప్టెంబర్ లో ఇప్పటి వరకు 12 కేసులు నమోదయ్యాయి. మండల కేంద్రమైన చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో మూడు నెలలకు గాను 187 నమోదయ్యాయంటే కుక్కల బెడద ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.రోజు రోజుకు కుక్క కాటులు అధికం అవ్వుతున్నాయని అయినా అధికారులు పట్టించుకోలేదనే విమర్శలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

**అందుబాటులో రేబిస్ టీకా**

**సిహెచ్‌సి ఇంచార్జి వైద్యులు శివ శంకర్**

సిహెచ్ సిలో కుక్క కాటు నివారణ వాక్సిన్ అందుబాటులో ఉందని ఆసుపత్రిలో ఎటువంటి టీకా కొరత లేదని సీహెచ్సీ ఇంచార్జి వైద్యులు డాక్టర్.శివ శంకర్ తెలిపారు.

# అక్రమాలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

## పిడియస్‌యు, ఏఐఎస్‌బి, పియస్‌యు




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** బుధవారం నగరంలో పిడియస్‌యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అంకన్న,సుబ్బరాయుడు, జయవర్ధన్‌లు మాట్లాడుతూ.. 2023 24 విద్యాసంస్థలో ఆర్ సిఎం డయాసిస్ ఆధ్వర్యంలో ఎయిడెడ్ పాఠశాలలో 26 పోస్టులు భర్తీ చేయడానికి కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని రోస్టర్ పద్ధతి ప్రకారం పాటించకుండా వారికి ఇష్టం వచ్చినటువంటి పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసుకొని జిల్లా ట్రెజరీని మోసం చేస్తూ ప్రభుత్వం సొమ్మును జీతంగా అర్జిస్తున్నారన్న విషయం పై అనేకసార్లు విద్యార్థి, యువజన, ప్రజా రాజకీయ కుల సంఘాల ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్జెడి, డిఇఓ,ట్రెజరీ అధికారులకు విన్నవించిన చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. లేని విద్యార్థులని ఉన్నట్లు చూపించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి కోర్టు ఆర్డర్ తెచ్చుకొని పోస్టులు భర్తీ చేయడం జరిగింది. పోస్టులు భర్తీలో అప్పటి, ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారులు మీనాక్షి, అనురాధ, డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డితో పాటు ప్రధాన సూత్రధారి పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యామల్ అవినీతి అక్రమాలకు పాల్పడి ఆర్సిఎం స్కూల్స్ యాజమాన్యానికి సహకరించి తప్పుడు పద్ధతుల్లో పోస్టులు భర్తీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని ఆరు మండలాల్లోని విద్యాశాఖ అధికారులు విద్యా శాఖ అధికారులు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ ను పక్కనపెట్టి ఆర్.సి.యం డయాసిస్ వారు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ తో జీతాలు చేస్తూ విద్యా వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్న ఆర్ సిఎం కొనసాగుతున్న జాన్ చేటురి, సురేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు రవీంద్రబాబు,లెక్చరర్ బాలరాజు,తలారి బాలరాజు పాత్ర కూడా ఉందని జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టి బాధితులను సస్పెండ్ చేసి వారి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎస్‌యు జిల్లా కన్వీనర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగి ఆవేదన సదస్సులు జయప్రదం చేయండి : ఏఐవైఎఫ్ పిలుపు

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా యువతంగం తమ విద్యను పూర్తి చేసి ఉపాధి అవశ అవకాశాలు లేక అసలా కుశలమవుతున్నారని అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష ఆర్గనైజింగ్ సెక్రటరీలు పెద్దలపల్లి ప్రభాకర్, చెప్పలి శివనాగేంద్రలు తెలిపారు, కడప జిల్లా కేంద్రంలో స్థానిక సిపిఐ కార్యాలయం హెూచి భవన్ నందు మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నేను ఉన్నాను నేను విన్నాను అని చెప్పి ఈ మాటలకే పరిమితమైన ప్రభుత్వం, గాని నేటి కూటమి ప్రభుత్వము అధికారం చేపట్టి ఏడాదినరవుతున్న నిరుద్యోగుల గురించి పట్టించుకోని చిత్తశుద్ధి లేని ప్రభుత్వం, ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ హామీలు,నిరుద్యోగుల పట్ల ఎన్నికల హామీలు నెరవేర్చు లేదని మండిపడ్డారు. (అయ్యా చంద్రబాబు ఉద్యోగాలు ఎలాగో లేవు కనీసం నిరుద్యోగ భృతి అయినా ఇవ్వండి) ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు సర్కార్ ఇంతవరకు నిమ్మకు నీ రెకినట్లుంది, కూటమి సర్కార్ డీఎస్సీ పరీక్షలు నిర్వహించినప్పటికీ అభ్యర్థులలో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని అనేక తప్పిదాలను సరి చేసే పద్ధతుల్లో విద్యాశాఖ లేదని,కనీసం మెరిట్ లిస్ట్ ప్రకటించ కుండా వెబ్ సైట్‌లో ఫలితాలు పెట్టకుండా అభ్యర్థులను పంపించమని చెప్పి ఉద్యోగాలు అమ్ముకున్నారని ఆరోపించారు, ప్రతి జిల్లాలోని విశ్వవిద్యాలయంలోనూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యాశాఖలలో ఖాళీల పోస్టులను భర్తీ చేయాలంటూ డిమాండ్ చేస్తూ అమరావతిని ఫ్రీ జోన్ ప్రకటించి ప్రకటించి అన్ని జిల్లాల వాళ్ళకి సమాన న్యాయం చేయాలని ఉద్యోగా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేసి,ప్రభుత్వమే ఉచిత స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉచితంగ




మెటీరియల్స్ అందజేయాలని ఆయన కోరారు, ఈనెల అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో నిరుద్యోగులు యువత ఎదుర్కొంటున్న సమస్యలపై, లికడప ఉక్కు లిఫ్యాక్టరీ నిర్మాణం పై చర్చించాలని ఆయన కోరారు, నిరుద్యోగుల సమస్యలపై ఈనెల 17న విజయవాడలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ ఆవేదన సదస్సు కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగింది,అదే విధంగా కడప జిల్లా కేంద్రంలో అక్టోబర్ 25,26 తేదీలలో నిరుద్యోగ సదస్సు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నగర నాయకులు చంద్ర అరుణ్ వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 16న ఢిల్లీలో జాతీయ సెమినార్ అక్టోబర్‌లో వ్యవసాయ కూలీల సమస్యల పై గ్రామాల పర్యటనలు

## కార్పొరేట్లు, ధనికులపై పన్నులు వేయాలి - మూడు రోజుల ముగింపు జాతీయ సమావేశాలలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు కె.విజయరాఘవన్

**కడప సిటీ మేజర్ న్యూస్** గ్రామీణ ఉపాధి చట్టం బలోపేతం కోసం అక్టోబర్ నెలలో గ్రామాలలో పర్యటించి వ్యవసాయ కూలీల స్థితిగతులపై దేశవ్యాప్తంగా 30 వేల గ్రామాలలో పర్యటనలు నిర్వహిస్తున్నట్లు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కె.విజయరాఘవన్ పిలుపునిచ్చారు. కడప జిల్లాలో మూడ్రోజులపాటు జరగిన ముగింపు సమావేశం సందర్భంగా బుధవారం హరిత హెూటల్ నందు కేరళ రాజ్యసభ సభ్యులు ఎంపీ శివదాసన్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బిజెపి ప్రభుత్వం మతోన్మాదంతో కలుపుకొని డబుల్ ఇంజన్ అయితే ,మాది వ్యవసాయ కార్మికులు రైతులు కార్మికులను కలుపుకొని ట్రిబుల్ ఇంజన్ అని ఆయన తెలిపారు. వ్యవసాయ కార్మికులను కలుపుకొని కలిసివచ్చే ఇతర సంఘాలతో గ్రామీణ ప్రాంతంలోని పేదలను సన్న చిన్న కారు రైతులను సమస్యలపై రానున్న కాలంలో ఆందోళన పోరాటాల నిర్వహించాలని సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. భూ సేకరణ పేరుతో పేద రైతుల భూములన్ని సోలార్ ప్లాంట్, హైవే రోడ్లు విస్తరణ గ్రీన్ ఎనర్జీ పేరుతో బలవంతంగా పేదల భూములను లాక్కుంటున్నారని ఆయన తెలిపారు ఎపిలో భూసేకరణ, భూసమీకరణ పేరుతో రైతులకు నష్టం చేస్తూ చంద్రబాబు లబ్ధిపొందుతున్నారని విమర్శించారు. దేశంలో వ్యవసాయాభివృద్ధి తిరోగమనంలో ఉందని తెలిపారు. భూమిలేని పేదలు ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వలసలు వెళ్తున్నారన్నారు. వలసల వల్ల పేదల జీవన ప్రమాణాలకు ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ విధానాలను కేంద్రంలోని బిజెపి అమలు చేస్తుండడంతో మైనార్టీల్లో అభద్ర ఏర్పడిందన్నారు. హిందుత్వ విధానాలు కుల, మతాల మధ్య విభజన తెస్తున్నాయని తెలిపారు. బిజెపి వివక్షాపూరిత విధానాలు రాజ్యాంగ వ్యతిరేకమని తెలిపారు. ఆర్ఎస్ఎస్ హిందుత్వ అజెండాను ఓడించాల్సిన అవసరం ఉందన్నారు.

పేదరిక నిర్మూలనకు భూ పంపిణీయే దివ్యౌషధం -మాది ట్రిబులింజన్ అని ఆయన తెలిపారు దళితులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మహిళల శ్రమ కారణంగా సంపద వృద్ధి అవుతోందన్నారు. కానీ, వారికి దక్కాల్సిన వాటా దక్కడం లేదని వివరించారు. కార్పొరేట్లుకు, అత్యంత ధనికులకు మాత్రమే లబ్ధి చేకూరుతోందన్నారు. పి-4 పథకం పేరుతో పేదలను ధనికులకు దత్తత ఇవ్వడం వెనుక పేదల వనరులను దోచుకునే కుట్రకోణం ఉందని వివరించారు. ఇటువంటి విధానం వల్ల ఎటువంటి ఉపయోగమూ లేదన్నారు.

కార్పొరేట్లు, ధనికులపై పన్నులు వేయడం ద్వారా సమకూరే నిధులను సమర్థవంతంగా పేదల అభ్యున్నతికి మళ్లిస్తే పేదరికం మాయమవుతుందని తెలిపారు. దేశంలోని 40 కోట్ల ఎకరాల్లో 12 కోట్ల ఎకరాలు ధనికుల చేతుల్లోనే ఉన్నాయన్నారు. ఈ భూములను వ్యవసాయ కార్మికులకు, పేదలకు పంపిణీ చేస్తే గ్రామీణ నిరుద్యోగాన్ని రూపుమాపవచ్చని తెలిపారు. పేదల కొనుగోలు శక్తి పెరగడానికి భూ పంపిణీ చేయడమే సరైన మార్గమని, ఇటువంటి అంశాలపై కౌన్సిల్ సమావేశాల్లో చర్చించామని తెలిపారు. వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు, కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మీది కార్పొరేట్లు, మతోన్మాదంతో కూడిన డబులింజన్ అయితే, మాది వ్యవసాయ కార్మికులు, రైతులు, కార్మికులతో కూడిన త్రిబులింజన్ అని పేర్కొన్నారు. ఎపిలో రాజ్యాంగ పరిరక్షణ సంస్థలు ఏర్పడడం




సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘాల జాతీయ కార్యదర్శి బి వెంకట్ నాయకులు విక్రమ్‌సింగ్, అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూకృష్ణన్, మహిళా వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కన్వీనర్ లలితాబాలన్, కేరళ వ్యవసాయ కార్మిక సంక్షేమ సంఘం బోర్డ్ చైర్మన్ చంద్రన్, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, మహిళా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ శివ నాగరాణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మనోహర్, కార్యదర్శి రామ్మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శివకుమార్, వి.అన్వేష్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి దేశంలోని 22 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు

# రూపాలు వేరైనా దేవుడు ఒక్కడే

### ఎవరి నమ్మకంతో వారు భక్తిశ్రద్ధలతో పూజించుకుందాం
### దేవతలను దూషిస్తే దేహశుద్ధి తప్పదు
### దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోల ప్రసాదం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** హిందూ ధర్మంలో దేవతలు రూపాలు వేరైనా దేవుడు ఒక్కడే అని, ఎవరి నమ్మకంతో వారు భక్తి శ్రద్ధలతో పూజించుకుందామని దేవతలను దూషిస్తే దేహశుద్ధి చేసి బహిష్కరించాలని దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోల ప్రసాద్ అన్నారు. బుధవారం సిఎస్ఐచర్చి సమీపంలో ఉన్న ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏ కులం వారైనా, ఏ మతం వారైనా వారికి నచ్చిన దేవుని భక్తిశ్రద్ధలతో కొలుచుకోవచ్చుని, ఎవరి నమ్మకాలను, మరెవరు కించపరిచి మాట్లాడకూడదని,ఎవరైనా అలా చేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గతంలో సోషల్ మీడియాలో ఒక వ్యక్తి ఒక దేవుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం చాలా బాధాకర మన్నారు. అలా మాట్లాడే వారిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటే ఇంకొకరు ఇంకొక దేవుని దూషించారని ఆయన అన్నారు, అలాగే చట్టాన్ని అలా చేతుల్లోకి తీసుకోవడం కూడా సమంజసం కాదని ఆయన అన్నారు, గతంలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు జమ్మలమడుగు వెళ్లే రహదారిలో ఉన్న ఏసుప్రభు విగ్రహాన్ని పగలగొట్టడం చాలా బాధాకరమన్నారు. ఇలా చేయడం కులాల మధ్య చిచ్చు పెట్టడమే అని ఆయన అన్నారు. చాలాచోట్ల హిందువు, ముస్లిం, క్రిస్టియన్, అనే తారతమ్యం లేకుండా కలిసిమెలిసి స్నేహపూరితంగా జీవిస్తున్నారన్నారు. ఎక్కడినుండో వచ్చినవారు వారి మధ్యలో చిచ్చులు పెట్టాలని చూస్తే అలాంటి వారిని సహించకూడదన్నారు. కలిసికట్టుగా ఉందాం ఎవరి నచ్చిన దేవుళ్లను వారు కొలుచుకుందాం అని ఆయన అన్నారు.

## మా కుమారుడు వివాహ వేడుకలకు హాజరు కావాలి

### మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వైసిపి కౌన్సిలర్ కోడి రమణ ఆహ్వాన పత్రిక



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని విజయ గార్డెన్స్ లో ఈనెల 29వ తేదీ జరగబోయే సోకే రాధ, సోకే వెంకటరమణ (కోడి రమణ) కుమారుడు సోకే వంశీ, తలుపుల శశికళ లవివాహ వేడుకలకు హాజరుకావాలని బుధవారం తాడేపల్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నివాసంలో ఆయనను కలసి శుభలేఖను ఆయనకు అందజేశారు. ముందుగా కోడి రమణ మిత్ర బృందాన్ని ఆప్యాయంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పలకరించారు. ఈ సందర్భంగా 29వ తేదీ జరగబోయే తన కుమారుని వివాహ వేడుకలకు తప్పనిసరిగా హాజరుకావాలని వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆయన కోరారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 29 జరగబోయే వివాహ వేడుకలకు తప్పకుండా హాజరవుతారని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప, బిసి సెల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కనక ,వైకాపా నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# 20వ తేదీన జిల్లా స్థాయి సీనియర్ హ్యాండ్ బాల్ పోటీలు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** జిల్లా స్థాయి సీనియర్ హ్యాండ్ బాల్ పోటీలను సెప్టెంబర్ 20 తేదీన కడప జిల్లా మైదుకూరు జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ నందు నిర్వహించడం జరుగుతుందని 6ఏ హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారిణి /క్రీడాకారులు పాల్గొనవలసిందిగా కోరడమైనదని తెలిపారు. జిల్లాస్థాయినందు ఎంపికైన క్రీడాకారిణి/ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని కావున జిల్లా స్థాయి నందు పాల్గొనే క్రీడాకారిణి/ క్రీడాకారులు తప్పనిసరిగా తమ యొక్క ఆధార్ జిరాక్స్ ను తీసుకురావాలని కోరారు. ఇందుకు 8639614144 ఫోన్ నెంబర్ ను సంప్రచవలసినదిగా కోరారు. ఈ క్రీడకు సెక్రటరీ ఈర్ల సంజీవరాయుడు, ఎన్.రమ్మని, ఎం.ఎల్ రామనాయక్, జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ నందు పాల్గొను క్రీడాకారి/ క్రీడాకారులు సెప్టెంబర్ 20వ తేదీన ఉదయం 9 గంటలకు మైదుకూరు బాయ్స్ హై స్కూల్ నందు హాజరు కావలసినాదిగా తెలిపారు.

# నిరుద్యోగ యువతి యువకులకు ఉపాది కల్పన

### జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏపిఎస్ఎస్‌డిసి జిల్లా ఉపాధి కార్యాలయం, నాక్ మరియు సీడాప్ వారి ఆధ్వర్యములో వైఎస్ ఆర్ జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు ఉపాది కల్పనలో భాగంగా ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు నాక్ అసిస్టెంట్ డైరె క్టర్ మేకల రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా ముఖం గా తెలియజేస్తూ ఈ జాబ్ మేళా 12 సెప్టెంబర్ 2025 (శుక్రవారం) నాడు ఉదయం 09:00 గంటలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, పులివెందుల,వై ఎస్ ఆర్ కడప జిల్లా నందు జరుగును. ఈ జాబ్ మేళాలో ఎఐల్ డిసోన్, డా. రెడ్డీస్ ఫౌండేషన్, పుస్కల్, చానల్ ప్లే, ఆదిత్య బిర్లా, సంయు గ్లాస్,జాన్ డీర్, ఓం ఎలెక్ట్రిక్ క్యాబ్స్, యంగ్ ఇండియా వంటి కంపెనీలు పాల్గొనను న్నాయి. దీనికి 18 నుండి 45 సంవత్సరాల వయసు కలిగి (ఆయా కంపెనీల వయో పరిమితిని బట్టి), పదవ తరగతి , ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, ఏదైన పీజీ, ఐటిఐ, డిప్లొమా, బిటెక్ పూర్తి చేసిన యువతి యువకులు అర్హులు. వీరి కి నెలకు రూ.10,000 నుండి 25,000 రూపాయలు జీతం ఇవ్వటం జరుగు తుందని తెలిపారు. కావున జిల్లా లోని నిరుద్యోగ యువత ఇంటర్వ్యూకు తమ బయో డేటా తీసుకొని, ఆధార్ కార్డు, మరియు విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం 9:00 గంటలకు హాజరై, ఉపాధి పొందగలరని నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ మేకల రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు https://naipunyam.ap.gov.in లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. మరిన్ని వివరాలకు 9640015507, నెంబర్‌కు సంప్రదించగలరు.

# ఉద్యోగులపై వేధింపు చర్యలు మానుకోవాలి

### ఎన్.ఎం.యు.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏవి శివారెడ్డి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక ఎన్.ఎం.యు.ఏ ఆఫీస్ నందు జోనల్ "సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశానికి జోనల్ అధ్యక్షులు నాగముని అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.వి.శివారెడ్డి ,ఎన్జీఓ అధ్యక్షులు, జేఏసీ ఛైర్మెన్ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.జిల్లాల నుండి రాష్ట్ర, జోనల్, రీజనల్ నాయకులు డిపో అధ్యక్ష కార్యదర్శులు, గ్యారేజి కార్యదర్శులు ముఖ్య నాయకులు హాజరయ్యారు. సంస్థ నియమనిబంధన పాటించకుండా ఉద్యోగులను డిపో మేనేజర్లు తీవ్ర వేధింపులకు గురి చేయడం మానుకోవాలని అన్నారు.ఉద్యోగస్థులకు అక్రమ పనిష్మెంట్, రికవరీలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంస్థ నిబంధనంకు విరుద్ధంగా ఆన్ కాల్ డ్రైవర్లను దూరప్రాంత సర్వీసులకు పంపిస్తూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. మహిళలకు చైల్డ్ కేర్ లీవులు మాంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్యారేజి సోదరులకు ఇచ్చిన ఛార్జిషీట్లు రద్దు చేయాలని కోరారు.అనంతరం జిల్లా ప్రజా రవాణా అధికారి కి వినతి పత్రం అందజేశారు.ఈ సమావేశంలో రీజినల్ కార్యదర్శి సుధాకర్, జోనల్ నాయకులు జనార్ధన్,వలీ,సుబ్బారావు,రీజనల్ వైస్-ప్రెసిండెంట్ పి.భానుప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలను పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

### బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప




**కడప టౌన్,మేజర్ న్యూస్:** ఆర్,సి,యం స్కూల్స్ యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు కుమ్మక్కు అయ్యి అధ్యేచ్ఛగా అక్రమాలు చేశారని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప ఆరోపించారు. బుధవారం బిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కడప జిల్లా వ్యాప్తంగా రోమన్ క్యాథలిక్ మిషన్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కాకుండా ఒక చోట భర్తీ చేయాల్సిన పోస్టులను మరొక చోట చెసిన ఈ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలుకు పంపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. జిల్లాలో ఆర్,సి,యం యాజమాన్య ప్రభుత్వ అనుమతులతో గత సంవత్సరం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. ఇవి కూడా ఎక్కడ రోస్టర్ పాయింట్స్ పాటించకుండా. అదేవిధంగా ఆర్,సి,యం యాజమాన్యం ఇంకా భరితెగించి ఆర్జెడి, డి,ఈ,ఓ అనుమతులు ఇచ్చిన ఆదేశాలను పక్కన పెట్టి, ఆర్సీఎం యాజమాన్యం రోస్టర్ పాయింట్లను, పాఠశాలలను, ప్రాంతాన్ని తారు మారు చేసి ఇష్టం వచ్చినట్లు బద్వేల్ ప్రాంతానికి చెందిన ఇద్దరు మహిళా అభ్యర్థులు దొంగ క్యాస్ట్ సర్టిఫికెట్లు సమర్పించిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చారు. మైదుకూరు మండలం కరుణగిరి లో ఇవ్వాల్సిన పోస్టులను కడపలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ లో ఇక్కడివి అక్కడ అన్నట్లు ఇష్టం వచ్చినట్లు పోస్టింగ్ లు ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల నోటిఫికేషన్ ప్రకారం ఇచ్చిన పోస్టులను భేకాతరు చేస్తూ కడప, మైదుకూరు, పోరుమామిళ్ల ఇలా చాలా మండల ఏంఈఓ ల తో ఆర్,సి,యం యాజమాన్యం కుమ్మకు అయ్యి ఖజాన శాఖ వారిని కూడా బోల్తా కొట్టించి జీతాలు తీసుకుంటున్నారు. ఇలా ప్రభుత్వం ఒక చోట పోస్టుల భర్తీ కి అనుమతులు ఇస్తే, ఆర్,సి,యం యాజమాన్యం మరొకచోట తమకు ఇష్టం వచ్చిన వారికి పోస్టులను ఇచ్చి, అక్రమాలకు పాల్పడుతున్నారని, వారి పైన విచారణ జరిపి, క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు పంపాలని డిమాండ్ చేశారు. అంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించ్చారు .అదేవిధంగా గతంలో పని చేసినటువంటి కడప జిల్లా విద్యాశాఖ ఏడి మునీర్ ఖాన్,కడప డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి ఇద్దరు పరీక్షలకు హాజరైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలించకుండా బీసీ డీ, బిసి బి, బి సి ఎ, వంటి కన్వర్టెడ్ క్రిస్టియన్ పోస్టులను దొంగ కాస్ట్ సర్టిఫికెట్ తయారు చేపించి పోస్టులను డబ్బులకు అమ్ముకున్న ఆర్,సి,యం డి,జీ,యం జాన్సన్ చెట్టూరు, అతనికి సహకరించినటువంటి విద్యాశాఖ అధికారులను ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు

# అభివృద్ధి పేరున జరుగుతున్న విధ్వంసాన్ని అడ్డుకున్న స్టాన్ స్వామి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మానవ హక్కుల కార్యకర్త, ఆదివాసుల కోసం జీవితాంతం పరితపించిన ఫాదర్ స్టాన్ స్వామి జైల్లో రాసిన "మౌన ప్రేక్షకుణ్ణి కాను" పుస్తకంను మిత్రజ్యోతి సాహితీ సాంస్కృతిక సంస్థ, విప్లవ రచయితల సంఘం, జనవిజ్ఞాన వేదిక సంయుక్తంగా పుస్తక పరిచయ సభను స్థానిక జెవివి కార్యాలయంలో కవి మహమూద్ అధ్యక్షతన జరిగింది. జనవిజ్ఞాన వేదిక జిల్లా యూత్ కన్వీనర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసులు వ్యక్తి ప్రయోజనాల కంటే సంఘ ప్రయోజనాలే ముఖ్యమని గ్రహించిన స్టాన్ స్వామి ఆదివాసుల కోసం పరితపించారని, ఆదివాసుల హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేశారు. భారత రాజ్యాంగం లోని ఐదవ షెడ్యూల్ లో ఉన్న ఆదివాసుల హక్కుల కోసం పనిచేశారు. పెసా చట్టం ప్రకారం ఆదివాసుల గ్రామసభ అనుమతి లేనిదే ఎవరూ కొనడానికి వీలులేదు. అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆదివాసుల భూములు ఆదివాసులకే అని ఉన్నా ప్రస్తుత ప్రభుత్వాలు తుంగలో తొక్కాయని, భూమి కోసం చేసే పోరాటాల వెనుక స్టాన్ స్వామి ఉన్నాడు. ఇలాంటి పోరాటాలు జరగకుండా ప్రభుత్వం అనేక మంది ఆదివాసులను జైలులో ఉంచారు. వారి కోసం పోరాడిన స్టాన్ స్వామి ని భీమా కోరేగాం కేసులో అన్యాయంగా ఇరికించారు. ఈ దుర్మార్గానికి వ్యతిరేకంగా ప్రజా స్వామికి వాదులందరూ గొంతెత్తారు. జైలులో కూడా ఆయనకు కనీసం వసతులు కూడా కల్పించకుండా ఆయన చనిపొవడానికి కారణం అయ్యారు. మిత్రజ్యోతి సాహితీ సంస్థ కన్వీనర్, కవి, రచయిత, మహమూద్ మాట్లాడుతూ ఈ పుస్తకం ప్రస్తుత సామాజిక స్థితికి అద్దం పడుతుందని, హక్కుల కోసం గొంతెత్తితే ఎటువంటి వారైనా కఠిన పరిస్థితులను ఎదుర్కోవలసిందేనని ఈ పుస్తకం చెబుతుంది. స్టాన్ స్వామి హక్కుల ఉద్యమంలో, ఆదివాసీ గుండెల్లో చిరకాలం జీవిస్తారని అన్నారు. విరసం కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ ఈ పుస్తకం భీమా కొరేగాం అక్రమ కేసులో నిర్బంధించబడిన




బుద్ధిజీవుల గొంతుక అని చెప్పారు. 2018 లో భీమా కొరేగాం ప్రాంతంలో జరిగిన అల్లర్ల నేపథ్యంలో ప్రభుత్వం ఒక కుట్ర కేసు మోపిందని, అందులో దేశంలో అత్యంత సుప్రసిద్ధులైన 16మంది మేధావులను ఇరికించి నిర్బందించారని, వారిలో ఇంకా కొందరు జైలులో మగ్గుతున్నారని, ఈ దుర్మార్గానికి వ్యతిరేకంగా ప్రజలు గొంతెత్తాలని అన్నారు. మధ్య భారతంలో కగార్ పేరుతో సహజ వనరులను తవ్వి తీయడానికి ఆదివాసులపై నరమేధం చేస్తున్నారని, దానిని ప్రశ్నించకుండా చేయడానికి ప్రభుత్వం అప్రజాస్వామిక చట్టాలను తీసుకొచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర నాయకులు తవ్వా సురేష్, రచయితలు దాదాహయత్, కుప్పిరెడ్డి పద్మనాభరెడ్డి, జింకా సుబ్రమణ్యం, చైతన్య మహిళా సంఘం పద్మ, గోపీనాథ్ రెడ్డి, సిపిఐ సుబ్బరాయుడు, ఇన్నర్ వీల్ భారతి, దేవానంద్, కొత్తపల్లి శ్రీను, పౌరహక్కుల సంఘం సురేష్, ప్రొఫెసర్ షఫీవుల్లా, షబ్బీర్, హైమ, రాకేష్, బాలనరసింహులు, సరస్వతమ్మ, ఆరవేటి చంద్రశేఖర్, ప్రజానాట్యమండలి పల్లవోలు రమణ, జాన్, జయసింహ తదితరులు పాల్గొన్నారు.